


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-5-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 100 పేజీలు: 12 వెల: 6.50







ఆదివారం హైదరాబాద్‌లో సిఎం చంద్రబాబు నివాసానికి వెళ్లి మంత్రి లోకేష్, ఇతర కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ

# చంద్రబాబు, పవన్ కుటుంబాలతో భేటీపై ప్రధాని మోడీ పోస్ట్

**విజయవాడ,మే 10,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లిన ఫొటోలను ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యుల్ని కలిసినట్లు తెలిపారు. వారందరినీ కలవడం, ఎన్నో విభిన్నమైన అంశాలపై అభిప్రాయాల్ని పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అలాగే, పవన్ యోగ క్షేమాల గురించి తెలుసుకున్నానని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ పోస్టు పెట్టారు.

# అమరావతి పనులకు కార్మికుల కొరత..

## ప్రపంచబ్యాంకు పరిశీలనలో వెల్లడి

**విజయవాడ, మే 10,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతిలో నిర్మాణ పనులు వేగంగా జరగాలని చెబుతున్నా దానికి తగిన విధంగా కార్మికులను నియమించుకునే విషయంలో నిర్మాణ సంస్థలు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలనుండి వచ్చినకార్మికులకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని, క్యాంపుల్లో వేసవిలో రేకుల కింద నివాసం ఉండాల్సి వస్తోందని, నీటి సదుపాయాలతో పాటు నిబంధనల ప్రకారం మరుగుదొడ్లు కూడా లేవని ఇటీవల ప్రపంచబ్యాంకు బృందం సభ్యుల పరిశీలనలో తేలింది. వెంటనే సదుపాయాలు కల్పించాలని బృంద సభ్యులు సిఆర్‌డిఏ అధికారులకు తెలిపారు. మొత్తం రాజధాని పరిధిలో సిఆర్‌డిఏ ఎడిసిఎల్ కలిపి 88 పనులు చేస్తున్నాయి. ఈ పనులు నిర్వహించేందుకు 11 కాంట్రాక్టు కంపెనీలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం 22 వేలమంది కార్మికులు కావాల్సి ఉంది. రాజధాని అమరావతి పరిధిలో కార్మికుల కోసం 20 క్యాంపులు ఏర్పాటు చేశారు. పనులు పెరిగిన నేపథ్యంలో కనీసం 30 వేలకు తగ్గకుండా సిబ్బంది నియమించుకోవాలని అధికారులు సూచించారు. ఇటీవల ఇంటీరియర్, జిఏడి టవర్లు, మంత్రులు జడ్జిల భవనాల అంతర్గత పనులు వంటి వాటికి సిబ్బంది అదనంగా కావాల్సి వచ్చింది. అలాగే లారీలు, బుల్‌డోజర్లు, క్రెయిన్లు, ట్రాక్టర్లు, సిమెంటు మిక్సర్లు అన్నీ కలిపి సుమారు 3600 వరకూ కావాల్సి ఉంది. అవి కూడా 1100 లోపే ఉన్నాయని తేల్చారు. ఇవన్నీ కూడా కాంట్రాక్టు కంపెనీలు ఒప్పందం సమయంలో సిఆర్‌డిఏకు సమర్పించిన నివేదికలే. ఆ నివేదికల ప్రకారం అంత పెద్దఎత్తున సిబ్బంది అవసరం ఉంది. అయితే కాంట్రాక్టు పొందే సమయంలో సమర్పించిన సిబ్బంది లెక్కలకూ, ఇప్పుడు వాస్తవ పరిస్థితికి అసలు పొంతన లేదని అధికారులు గుర్తించారు. మొత్తంగా 17 వేలమంది కార్మికులు కూడా లేరని ఇటీవల అధికారులు తేల్చారు. అయినా, కాంట్రాక్టు కంపెనీలు మాత్రం లెక్కల్లో చూపిస్తున్నాయి. దీనిపై ఇటీవల తనిఖీ చేయగా క్యాంపుల్లోఉండే కార్మికులతోపాటు బయట నుండి రోజువారీ కార్మికులు వస్తున్నారని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. రాజధాని పరిధిలో ఎన్‌సిసి, ఎల్అండ్‌టి, కెపిసి, కెఎంవి, ఎస్‌పిసిఎల్, బిఎస్‌ఆర్, ఎంవిఆర్, ఆర్‌విఆర్, ఎంఈఐఎల్, బిఎస్‌సిపిఎల్, పివిఆర్ సంస్థలు పనిచేస్తున్నాయి. ఆయా సంస్థల మొత్తం కాంట్రాక్టు విలువ 43 వేల కోట్లకుపైనే ఉంది. వారిచ్చిన నివేదికల ప్రకారమే మొత్తం రాజధాని పరిధిలో 20 వేలమంది కార్మికులు కూడా లేరు. ఆచరణలో 17 వేలమంది కూడా పనుల్లో లేరని తేలింది. ఇక్కడ 20 ప్రాంతాల్లో కార్మికులకు ఆయా సంస్థలు నివాస సదుపాయం కల్పించాయి. వాటిల్లో ఇటీవల ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు పర్యటించారు. ఏ క్యాంపులో కూడా నిబంధనల ప్రకారం సదుపాయాలు లేవని గుర్తించారు. అదే విషయాన్ని రివ్యూలో సిఆర్‌డిఏ కమిషనర్, ఎడిసిఎల్ ఎమ్‌డి, ఈఎన్‌సి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లిన ప్రధాని మోడీ

## పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నరేంద్రమోడీ

## బాబుతో గంటకు పైగా మోడీ భేటీ, తెలంగాణ పరిస్థితిపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** హెచ్ఐసిసిలో నరేంద్ర మోడీ తన చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్‌లో ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నివాసాలకు వెళ్లారు. ప్రధాని తొలుత పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పరామర్శించారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కల్యాణ్‌కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ఇంటికి మోడీ వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అక్కడ 20 నిమిషాల పాటు ప్రధాని ఉన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్,కేంద్ర మాజీ మంత్రి చిరంజీవి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. తర్వాత నేరుగా జూబ్లీహిల్స్‌లోని నారా చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రధానికి చంద్రబాబుతో పాటు ఎపి మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. చంద్రబాబుతో మోడీ సమావేశం గంటకు పైగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర పరిస్థితిపై చర్చించారని సమాచారం. అంతకుముందు గచ్చిబౌలిలోని సింధు ఆస్పత్రికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ, ఆస్పత్రిని ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం సింధు ఆస్పత్రిని, సింధు ఆస్పత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సలను పరిశీలించారు. సింధు ఆస్పత్రి ప్రాంగణంలోని ఆలయంలో మోడీ పూజలు చేశారు. పరిసర ప్రాంతాల్లోనూ ఆరోగ్య సేవారంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ప్రశంసించదగ్గ ప్రయత్నమని, అత్యాధునిక సాంకేతికతనూ, నవీన ఆవిష్కరణలనూ సమన్వయం చేసేందుకు ఆసుపత్రి బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అభినందనీయమని ట్వీట్ చేశారు.

# ముస్లిం స్టూడెంట్లకు ఉచిత విద్య

>> ప్రభుత్వం కట్టుబడి ఉందనేదానికి ఇదోక ఉదాహరణగా తెలిపారు.ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందన్నారు.అడంగళ్లు, పాస్ పుస్తకాలు వేగంగా అందిస్తున్నామన్నారు. 1.37 లక్షల ఎకరాలు 22ఏ నుంచి తొలగించామన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను సిటిజెన్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నాం అన్నారు.రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు ఒకటే ప్లాట్ ఫాం పైకి తీసుకురావాలని నిర్ణయించాం అన్నారు.గత పాలకుల విధ్వంసం చేసినా రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుంటున్నామన్నారు.రూ. 11 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం లభించింది అన్నారు..డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా చేపడుతున్నాం అన్నారు.రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం అన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన పెరియకరుప్పన్

**చెన్నై, మే 10:** తమిళనాట రాజకీయాల్లోప్రతిరోజు ట్విస్టులు నెలకొంటున్నాయి. నిన్నమొన్నటివరకూ మెజార్టీకోసం చిన్న పార్టీలు ఇచ్చిన ట్విస్ట్‌లు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. అవన్నీ సద్దుమణిగి సీఎంగా విజయ్ ప్రమాణం తోపాటు మరో 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేస్తే ఇపుడు తాజాగా మరో ట్విస్ట్ ఎదురయింది. రాష్ట్రంలోని తిరుపత్తూరు నియోజకవర్గంలో చోటుచేసుకున్న అనూహ్య ఫలితంపై మాజీ మంత్రి, డీఎంకే సీనియర్ నేత కేఆర్ పెరియకరుప్పన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం సంచలనం కలిగించింది. ఈ ఎన్నికల్లో ఆయన కేవలం ఒక్క ఓటు తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో ఆయన తిరుపత్తూరు నియోజకవర్గంలో చోటుచేసుకున్న అనూహ్య ఫలితంపై సవాలు విసిరారు. హీరో విజయ్ నేతృత్వంలోని టివికె అభ్యర్థి శ్రీనివాస సేతుపతి విజయాన్ని సవాలు చేస్తూ ఆయన తాజాగా మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొత్తగా ఎన్నికైన టీవీకే ఎమ్మెల్యే శ్రీనివాస సేతుపతి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయకుండా, అసెంబ్లీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిరోధించాలని కోరారు. అసెంబ్లీలో జరగబోయే విశ్వాస తీర్మానంలో సదరు అభ్యర్థి ఓటు వేయకుండా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును అభ్యర్థించారు. ఈ కేసు ప్రాధాన్యత దృష్ట్యా, మద్రాస్ హైకోర్టు ఆదివారం నాడే ప్రత్యేక విచారణ జరపాలని నిర్ణయించడం గమనార్హం. తిరుపత్తూరులో టీవీకే అభ్యర్థికి 83,375 ఓట్లు రాగా, పెరియకరుప్పన్ కేవలం ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. అయితే ఈ గెలుపు వెనుక మస్కట్ నుంచి వచ్చిన మణికందన్ శివానంతం అనే యువకుడి ఓటు కీలకమైందని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. విజయ్ పార్టీకి ఓటు వేయడానికే తాను విదేశాల నుంచి వచ్చానని ఆ యువకుడు పోస్ట్ చేయడంతో, ఆ ఒక్క ఓటే ఫలితాన్ని తారుమారు చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎం పవన్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ప్రధాని మోడీ

# 2,500 ఎంబిబిఎస్ సీట్లు

>> తీసుకొచ్చింది. చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తప్ప జగన్ చేసిందేమిటి? రూ.8480 కోట్ల అంచనాతో 17 కాలేజీల నిర్మాణానికి కేంద్రం నిధులు మినహా రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు అని ఆరోపించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పనులు ఆలస్యమవుతాయనే ఉద్దేశంతోనే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని ఎంచుకున్నారు. విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారు. జగన్ రెడ్డి హయాంలో విద్యా రంగం పూర్తిగా నాశనమైందని కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ఒక్క డిఎస్సీ నిర్వహించలేదు. వేలాది స్కూళ్లను మూసివేసి గ్రామీణ విద్యార్థులను చదువుకు దూరం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత 62 శాతానికి పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని 85 శాతానికి పెంచిన ఘనత నారా లోకేశ్‌ది. అధికారంలోకి రాగానే 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం అని తెలిపారు.



ఆదివారం తిరుమలలో సిఇసి జ్ఞానేష్‌కుమార్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

# శ్రీవారి సేవలో సిఇసి జ్ఞానేష్ కుమార్

**తిరుమల,మే 10ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. తిరుమలశ్రీవారిని ఆదివారం ఉదయం సిఇసి గ్యానేష్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తమిళ సిఎం విజయ్‌కు అభినందనలు: డిసిఎం పవన్

**విజయవాడ,మే 10,ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు సీఎంగా ప్రమాణం చేసిన విజయ్‌కు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అభినందనలను తెలియజేశారు. విజయ్‌తో పాటు ప్రమాణం చేసిన మంత్రులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలిపారు. నూతన ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆకాంక్షిస్తున్నానన్నారు. పారదర్శక, ప్రగతిశీలమైన పాలనను అందిస్తుందని ఆకాంక్షిస్తున్నానని వివరించారు. తమిళనాడును మరింత అభివృద్ధి, సుసంపన్న దిశగా నడిపిస్తారని ఆశిస్తున్నానని పవన్ పేర్కొన్నారు.

# మార్పు కోరుతున్న దేశం

>> చేసుకుందని, పుదుచ్చేరిలో కూడా ఎన్డీయే రెండెసారి అధికారంలోకి వచ్చిందన్నారు. దేశం మొత్తం మార్పును కోరుకుంటోందన్న ప్రధాని, ఏ రాష్ట్రంలోనూ కుటుంబ పాలనను ప్రజలు కోరుకోవట్లేదని పేర్కొన్నారు. ఈసారి తెలంగాణలోనూ బిజెపి సర్కార్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు కూడా కుటుంబ పార్టీలేనని తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారని, తెలంగాణలోనూ అలానే ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ విధానం మొదట ఓట్లు దండుకో, తర్వాత మర్చిపో అన్నట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ పొత్తులు ఎప్పుడూ అభివృద్ధి నిరోధకులతోనే ఉంటాయని మండిపడ్డారు. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉందని, కాంగ్రెస్ ఎక్కడున్నా ఒక్కటే మోడల్ ఎన్నికల ముందు అలవికాని హామీలు ఇస్తారు. తర్వాత సాకులు వెతుకుతారు. తెలంగాణలో కూడా అదే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ విద్వేష రాజకీయాలను రెచ్చగొడుతుందని, పార్టీ ఎంఎంసిగా మారిందని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటున్నప్పటికీ, మావోయిస్టులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల ఇంధన సంక్షోభం తలెత్తినప్పటికీ దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలు పెరగకుండా జాగ్రత్త పడుతున్నామని ప్రధాని తెలిపారు.పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించండి. విదేశీ మాదకద్రవ్యాన్ని మనం కాపాడుకోవాలి. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలి. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలి. ప్రజా రవాణాను వినియోగించాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలి. మధ్యతరగతి ప్రజలు విదేశీ ప్రయాణాలు మానుకోవాలి అని అన్నారు. దేశం నుంచి బయటకు వెళ్లే ధనాన్ని అరికట్టడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. బంగారం కొనుగోలుపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగారం ధర భారీగా పెరిగిపోయిందని.. ఏడాదిపాటు ప్రజలు బంగారం కొనడం ఆపేయాలని సూచించారు. ఇక, వంట నూనెల వినియోగాన్ని కూడా తగ్గించుకోవాలని చెప్పారు. అలాగే, ఎరువులు, రసాయనాల వినియోగం తగ్గించాలన్నారు. విదేశాల నుంచి భారీగా రసాయన ఎరువులను దిగుమతి చేసుకుంటున్నామని.. రసాయన ఎరువుల వల్ల భూమికి చాలా నష్టం జరుగుతుందని చెప్పారు. వ్యవసాయంలో డీజిల్‌కు బదులు సౌర పంపులను ప్రోత్సహిస్తున్నామని.. వ్యవసాయంలో స్వదేశీ వస్తువులను ఎక్కువగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కనీసం ఏడాది పాటు విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని ప్రధాని అన్నారు. విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాలని.. రసాయన ఎరువులను తగ్గించుకుంటే విదేశీ ద్రవ్యాన్ని మిగిలించుకోగలమని మోడీ చెప్పారు.

# దళపతి విజయ్

>> ఆప్యాయంగా మాట్లాడటం అందరినీ ఆకర్షించింది.

**ఏది ఆచరణ సాధ్యమో అదే చేసి చూపిస్తా: తొలి ప్రసంగంలో విజయ్**

ఆలోచిస్తాం, అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పబోనని, ఏది సాధ్యమో అదే చేస్తామని టివికె అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. నెహ్రూ స్టేడియంలో ఆదివారం రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన తర్వాత ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తొలిప్రసంగంలోనే డిఎంకె ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. రాష్ట్రం సుమారు రూ.10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ఉందని, ఖజానాను పూర్తిగా తుడిచిపెట్టేశారని సంచలన ఆరోపణలు చేశారు. తన ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందని, అవినీతిని ఏమాత్రం సహించబోనని, తప్పు చేస్తే తన వారిని కూడా ఉపేక్షించనని గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

ఈ సందర్భంగా విజయ్ భావోద్వేగంగా ప్రసంగించారు. సినిమాల్లో ఎలాగైనా నిలదొక్కుకోవాలని కష్టపడిన ఒక సాధారణ అసిస్టెంట్ డైరెక్టర్ కొడుకుగా, నాకు పేదరికం, ఆకలి విలువ బాగా తెలుసు. నేనేమీ రాజుల కుటుంబం నుంచి రాలేదు. మీలో ఒకడిగా, మీ కుటుంబ సభ్యుడిగా, మీ బిడ్డగా, మీ అన్నగా, తమ్ముడిగా నన్ను నేను భావిస్తున్నా. మీరు కూడా నన్ను అలాగే ఆదరించినందుకే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తనను ఎన్నో అవమానాలు, కష్టాలు చుట్టుముట్టినా ప్రజలు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకోవడానికే వచ్చానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, గత ప్రభుత్వం రాష్ట్రంపై మోయలేని అప్పుల భారాన్ని మోపి, ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిపోయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనం బాధ్యతలు స్వీకరించాం. ఇది నిందలు వేయడం కాదు, వాస్తవ పరిస్థితిని ప్రజల ముందుంచాలి. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు తెలియజేసేందుకు ఒక శ్వేతపత్రం విడుదల చేస్తాను. మాది పారదర్శకమైన ప్రభుత్వం. ఏదీ దాపరికాలు లేకుండా, ముసుగులు వేసుకోకుండా బహిరంగంగానే వ్యవహరిస్తానని విజయ్ ప్రకటించారు. అవినీతిపై తన వైఖరిని స్పష్టం చేస్తూ, ప్రజాధనం నుంచి ఒక్క పైసా కూడా నేను ముట్టుకోను. ఆ అవసరం నాకు లేదు, అది మీకు బాగా తెలుసు. ఈ విజయ్ తప్పు చేయడు, ఇతరులను చేయనివ్వడు. నా ప్రభుత్వంలో ఉన్నవారైనా సరే, తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు.

గెలిచాం కదా అని ఆటలు ఆడదామనే ఆలోచన ఎవరికైనా ఉంటే, ఇప్పుడే దాన్ని తుడిచిపెట్టేయండి. ఇక్కడ ఒకే ఒక్క పవర్ సెంటర్ ఉంటుంది, అది నా నాయకత్వంలోనే ఉంటుంది. వేర్వేరు అధికార కేంద్రాలకు తావు లేదని గట్టిగా హెచ్చరించారు. తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ, మహిళల భద్రతకు కఠిన చర్యలు తీసుకుంటాం. యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్ సంస్కృతిని అణిచివేసేందుకు ఇప్పటి నుంచే చర్యలు మొదలుపెడతాను. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, విద్య, రేషన్, వైద్యం, తాగునీరు, రోడ్లు, బస్సు సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలపైనే నా పూర్తి దృష్టి ఉంటుందని హామీ ఇచ్చారు. తన ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సిపిఎం నేతలు ఎంఎ బేబీ, కే. బాలకృష్ణన్, విసికె నేత తిరుమావళవన్, సిపిఐ నేత డి.రాజా సహా ఇతర మిత్రపక్షాల నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇది ఒక కొత్త ఆరంభం. నిజమైన లౌకిక, సామాజిక న్యాయంతో కూడిన పాలన ఇక్కడి నుంచే మొదలవుతుందని విజయ్ అన్నారు.

## వారం - వర్జ్యం

11-05-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
నవమి మ.3.18
శతభిష రా.1.25
వర్జ్యం : ఉ.8.10-9.48
దు.మ.12.30-మ.1.21,
2)మ.3.04-మ.3.55
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:**గత అనుభవం ద్వారా కొన్ని సమస్యల నుండి తప్పించుకోగలుగుతారు. అతిథి మర్యాదలకు ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబసభ్యుల అభివృద్ధికి మీరు ఎక్కువ శ్రమ చేయవలసి వస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

**మిథునం:**మీ గురించి చెడుగా ప్రచారం చేసే వ్యక్తుల నుండి దూరంగా వుండడం మంచి, కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం:**అనుకూల ఫలితాలు ప్రతికూల ఫలితాలు సరిసమానంగా ఉంటి. వస్తు భద్రత పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:**నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. బంధువులతో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్త పడండి.

**కన్య :**నిర్వహించ లేక పారిపోతారని ఇతరులు వేసిన అంచనాలు తలక్రిందులు చేస్తాయి.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**తుల :** ఇష్టం లేకపోయినా, నమ్మకం లేకపోయినా కొందరిని తాత్కాలికంగా నమ్మాల్సిన స్థితి తప్పదు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీ పలుకుబడి అన్ని విధాలుగా ఉపయోగించి ఉద్యోగపరమైన ఒత్తిళ్ళను తట్టుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు:** అధిక శ్రమ వలన ఆరోగ్య పరంగా కొద్దిపాటి ఒడిదుడుకులు ఉంటాయి. సమావేశాలలో పాల్గొంటారు.

**మకరం:** అన్ని విషయాలలో పురోగతి బాగుంటుంది. లాభాలు మాత్రం చేతి కందవు. సమయం పడుతుంది.

**కుంభం:** ఉద్యోగపరంగా మీ స్థాయి తగ్గనున్నదని శత్రువర్గం ప్రచారం అధికం అవుతుంది. ఋణాలు తీరుస్తారు.

**మీనం:** ఆర్థిక పరమైన ఒత్తిళ్ళు ఉంటాయి. సర్దుబాటు చేసే కొద్ది మరికొన్ని పుట్టు కొస్తాయి. కళా,సినిమా రంగాల వారికి ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దేవాన్ష్‌కు ప్రధాని మోడీ అభినందనలు

## మా ఇంటికి వచ్చి ప్రధాని చూపిన ఆప్యాయత మరువలేనిది:చంద్రబాబు

## చంద్రబాబు నివాసంలోని సీతారాములకు మోడీ పూజలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** ప్రధాని నరేంద్ర మోడీ తమ నివాసానికి రావడం తన కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన సాయంత్రమని ఎపి సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని మోడీ చూపిన ఆప్యాయత, కుటుంబ సభ్యులతో ఆయన కలివిడిగా మాట్లాడిన తీరు ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ పర్యటనకు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహానికి ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'ఈ (ఆదివారం) సాయంత్రం మా కుటుంబం ఎప్పటికీ గుర్తుంచుకోదగిన ఒక మధురానుభూతిని మిగిల్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఈరోజు(ఆదివారం) మా నివాసంలో ఆతిథ్యం ఇవ్వడం ఒక గౌరవంగా, ఆనందంగా భావిస్తున్నాను. ఆయన చూపిన ఆత్మీయత, ఆప్యాయత, మాతో ఎంతో ఉదారంగా సంభాషించిన తీరు ఈ సందర్భాన్ని మా అందరికీ ఎంతో ప్రత్యేకంగా మార్చాయి. ఆయనతో గడిపిన ప్రతి క్షణం మాకు చాలా విలువైంది.

మా ఆహ్వానాన్ని మన్నించి, ఎంతో దయతో మా నివాసానికి వచ్చినందుకు ప్రధానమంత్రికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఆయన అందిస్తున్న నిరంతర ప్రోత్సాహానికి, మద్దతుకు కూడా ధన్యవాదాలు' అంటూ చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు (నారా లోకేశ్, దేవాన్ష్) ప్రధానికి సాదరంగా స్వాగతం పలికారు. దేవాన్ష్ భుజంపై చేయి వేసి ప్రధాని మోడీ ఇంట్లోకి వెళ్లారు. ఎంతో ఆత్మీయంగా దేవాన్ష్‌ను ప్రధాని మోడీ మాట్లాడాలి ఫోటోలను సైతం పంచుకున్నారు. సుమారు గంటా పది నిమిషాల పాటు చంద్రబాబు నివాసంలో గడిపిన మోడీ, అక్కడి సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెస్‌లో విశేషంగా రాణిస్తున్న నారా లోకేష్ తనయుడు దేవాన్ష్‌ను అభినందించారు. మరిన్ని అవార్డులు గెలుచుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. అనంతరం, చంద్రబాబుతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాని తమ ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించడంపై చంద్రబాబు కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.



చంద్రబాబు మనుమడు దేవాన్ష్ భుజంపై చేయివేసి ఇంటి లోపలకు వస్తున్న ప్రధాని మోడీ

# మోడీ విధానాలే స్ఫూర్తి

>> పనిచేస్తున్నారని, 75 ఏళ్ల వయస్సులో ప్రధాని పాటించే ఆరోగ్య సూత్రాలు, శారీరక ధృడత్వం వంటివి తనకు స్ఫూర్తి అని మంత్రి లోకేష్ ప్రధానితో చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ పని విధానం చూస్తుంటే... 25 ఏళ్ల వయస్సున్న ముగ్గురు యువకులు ప్రధానిలో ఉన్నట్టు చురుగ్గా పని చేస్తారని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు ఇద్దరూ తనకు మెంటార్లే ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లోనూ, అభివృద్ధిలోనూ, ప్రజా సంక్షేమంలోనూ దేశంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు తనకు మార్గదర్శకులని... ఇద్దరూ తనకు మెంటార్లేనని, గురువులుగా వారిని అనుసరిస్తానని లోకేష్ అన్నారు. అంకితభావంతో, సేవా దృక్పథంతో భావితరాల కోసం నిస్వార్థంగా పని చేసే మోడీ, చంద్రబాబుల స్పీడ్ అందుకోవాలనే తన కల సాకారం కావాలని కోరుకుంటున్నాన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని ఎప్పుడు కలిసినా తన నియోజకవర్గం మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించడం నారా లోకేష్ ఆనవాయితీగా పెట్టుకున్నారు. మంగళగిరి చేనేత శాలువాతో ప్రధానిని సత్కరించి లోకేష్.. మంగళగిరి చేనేత విశిష్టతను ప్రధానికి వివరించారు.

హాయిలే గత వారం పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-5-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 100 పేజీలు: 12 వెల: 6.50

**అసోం ఎన్డీయే పక్ష నేతగా హేమంత; రేపు ప్రమాణం**

**ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగిస్తాం: పుతిన్**

# మార్పు కోరుతున్న దేశం



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో డప్పు వాయించిన ప్రధాని మోడీ

- ఏ రాష్ట్రంలోను కుటుంబ పాలనను ప్రజలు కోరుకోవడం లేదు..
- కాంగ్రెస్ పొత్తులు ఎప్పుడూ అభివృద్ధి నిరోధకులతోనే ..
- బంగారం ధర భారీగా పెరిగింది.. ఏడాది పాటు కొనకండి
- హైదరాబాద్ బహిరంగ సభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** పశ్చిమ బంగాల్‌లో తొలిసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పశ్చిమబంగాల్‌లో బిజెపి చరిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అక్కడి ప్రజలు చేసిన ప్రతిజ్ఞ ప్రకారం బిజెపిని గెలిపించుకున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజల నుంచి కూడా అలాంటి ఉత్సాహమే కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలో ఈసారి వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. అంతకుముందు తన కోసం కార్యకర్తలు తెచ్చిన పెయింటింగ్స్‌ను సేకరించాలని ప్రధాని ఎస్పీజీని ఆదేశించారు. పెయింటింగ్స్ వేసిన చిత్ర కళాకారులకు తిరిగి లేఖలు రాస్తానని చెప్పారు. ప్రియమైన తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్నారు. మోడీని చూసిన ఆనందంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలతో సభ ప్రాంగణాన్ని హోరెత్తించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న ప్రధాని మోడీ, పశ్చిమ బెంగాల్‌లో ఓడిపోయింది రాజకీయ పార్టీ కాదని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులని అన్నారు. టిఎంసీ తానాషాహీ మోడల్‌తో ప్రజలను ఇబ్బంది పెట్టిందని, బెంగాల్ ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛావాయువు పీల్చుకుంటున్నారని చెప్పారు. పదేళ్ల క్రితం బెంగాల్‌లో బిజెపి ఎమ్మెల్యేలు ముగ్గురే ఉండేవారని, ఇప్పుడు 200 మందికి పైగా గెలిచారని, పశ్చిమబెంగాల్‌లో అవినీతి, కుటుంబ పార్టీలను ప్రజలు ఓడించారని తెలిపారు. బెంగాల్ విజయోత్సవం తెలంగాణలో కనిపిస్తోందని, ఆ రాష్ట్రంలో ఎలాంటి ఉత్సాహాన్ని చూశామో అచ్చం తెలంగాణలో కూడా అదే ఉత్సాహం కనిపిస్తోందని చెప్పారు. అస్సాంలో బిజెపి హాట్రిక్ విజయాన్ని సొంతం >>2



ఆదివారం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో గవర్నర్ అర్లేకర్ విజయ్‌చేత ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించిన దృశ్యం

# దళపతి విజయ్

## చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో అశేష అభిమానుల మధ్య సిఎంగా ప్రమాణం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రముఖులు హాజరు

### మరో 9 మంది మంత్రులు కూడా ప్రమాణం

**చెన్నై, మే 10:** తమిళనాట రాజకీయ పార్టీని స్థాపించి రెండున్నరేళ్లలోపే అధికారంలోకి తీసుకువచ్చిన టివికె చీఫ్ విజయ్ ఆదివారం ముఖ్యమంత్రిగాప్రమాణ స్వీకారంచేసారు. నగరంలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈకార్యక్రమంలో గవర్నర్ విశ్వనాథ్ అర్లేకర్ విజయ్‌చేత రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. 1967 తర్వాత డిఎంకె, అన్నాడిఎంకెలు కాని రాజకీయ పార్టీగా టివికె రికార్డుసాధించిన తరుణంలో టివికె విజయ్ ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలుచేపట్టారు. ఆయనతోపాటు తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. ప్రమాణస్వీకారం సందర్భంగా నెహ్రూ స్టేడియం పరిసరాల్లో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లుచేసారు. రాజకీయ, సినీ ప్రముఖులు, పారిశ్రామికరంగాల ఉద్దండులు ఎందరో ఈ ప్రమాణ స్వీకారకార్యక్రమానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీనుంచి రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. విజయ్‌తోపాటు ఎన్ ఆనంద్, అదవ అర్జున, కెఎ సెంగోట్టియన్,ఎస్‌కీర్తన, కెజి అరుణ్‌రాజ్, పి వెంకటరమణన్, సిఆర్ నిర్మల్‌కుమార్, రాజ్‌మోహన్, టికెప్రభులు మంత్రులగా ప్రమాణస్వీకారంచేసారు. బిజెపి అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, మాజీ చీఫ్ కె అన్నామలైలు కూడా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. వీరితోపాటు విసికె అధ్యక్షుడు పెరుమావళన్, సిపిఐ, సిపిఎం నేతలు బాబీ, రాజా వంటి సీనియర్‌నేతలు కూడా పాల్గొన్నారు. ఐయుఎంఎల్ పార్టీ నాయకులు, ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం సచివాలయానికి వెళ్లి తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

కాగా జోసెఫ్ విజయ్‌ప్రమాణస్వీకార కార్యక్రమంలో సినీ నటి త్రిష కృష్ణన్, ఆమె తల్లికి ముందువరుసలోనే సీట్లు కేటాయించారు. అదే వరుసలో విజయ్ తండ్రి చంద్రశేఖరన్, తల్లి శోభ చంద్రశేఖరన్‌లకు సీట్లు ఏర్పాటుచేసారు. వేడుక ప్రారంభానికిముందే అక్కడకు చేరుకున్న త్రిష విజయ్ తల్లి శోభతో >>2

# మోడీ విధానాలే స్ఫూర్తి

- ప్రధాని, చంద్రబాబు నాకు గురువులు: మంత్రి లోకేష్
- ఎపి అభివృద్ధికి ప్రధాని చేసిన సాయానికి కృతజ్ఞతలు చెప్పిన సిఎం చంద్రబాబు
- ఇక బరువు తగ్గొద్దంటూ లోకేష్‌కు ప్రధాని సలహా
- గంటపైగా చంద్రబాబు నివాసంలో గడిపిన ప్రధాని మోడీ



ఆదివారం హైదరాబాద్‌లోని సిఎం చంద్రబాబు నివాసంలో సమావేశమైన ప్రధాని మోడీ. చిత్రంలో మంత్రి లోకేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఎపి సిఎం నారా చంద్రబాబు ఇంటికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ గంటకుపైగా సమయాన్ని చంద్రబాబు నివాసంలో గడిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసాంతం నవ్వులు విరిశాయి. సిఎం చంద్రబాబు నివాసంలోకి అడుగు పెడుతుండగానే... ఓ ఫొటో చూసిన ప్రధాని ఏడాది క్రితం అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా సరిగ్గా ఏడాది క్రితం యువగళం కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ ఢిల్లీలో చేయించారు మంత్రి నారా లోకేష్. అప్పటి ఫొటోను ఫ్రేమ్ చేయించి.. అందులో యువగళం కాఫీ టేబుల్ బుక్ కూడా భద్రపరిచారు. ఇది సిఎం చంద్రబాబు ఇంట్లోకి వెళ్లే ముందు కనిపిస్తుంది. ప్రధాని మోడీ ఆ ఫొటోను చూసి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోడీ ఆవిష్కరించి ఏడాది పూర్తైందని. యాధృచ్ఛికంగా ప్రధాని తమ ఇంటికి వచ్చారంటూ ప్రధాని మోడీకి నాటి సంఘటనలను లోకేష్ గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సిఎం చంద్రబాబు ఇంటలోని రామమందిరం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహాలు దశాబ్దాల క్రితం నాటివని, ఆ పంచలోహ విగ్రహాలను నందమూరి తారకరామారావు తమకు ఇచ్చారని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీకి వివరించారు. చంద్రబాబు నివాసంలో ప్రధానితో సమావేశం సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి కేంద్రం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సాయానికి సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఇక ఈ సమావేశంలో లోకేష్ ఫిట్నెస్‌పై ఆసక్తికర సంభాషణ జరిగింది. లోకేష్ ఇలా స్లిమ్‌గా, ఫిట్‌గా మారడానికి ప్రధాని మోడీనే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు. తొలిసారి ప్రధానితో భేటీ అనంతరం లోకేష్ ఫిట్నెస్, డైట్‌పై శ్రద్ధ పెట్టారని సిఎం చంద్రబాబు ప్రధానికి చెప్పారు. లోకేష్ ఇంకా బరువు తగ్గొద్దంటూ మోడీ సలహా ఇచ్చారు. ఫిట్నెస్ విషయంలో మీరే స్ఫూర్తి అని... మరింత ఫిట్‌గా మారతానని లోకేష్ ప్రధానితో చెప్పారు. దేశం కోసం క్షణం తీరికలేకుండా >>2

# నేడు సింగపూర్‌కు మంత్రి లోకేష్

## పలు కీలక సమావేశాలకు హాజరు

**విజయవాడ,మే 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. సోమవారం ఆయన సింగపూర్ లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎంటీఐ కార్యాలయంలో జరిగే జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం సింగపూర్‌లోని సన్ టెక్ సిటీలో వరుస భేటీలు జరపనున్నారు.

మధ్యాహ్నం 1:30 గంటల నుంచి 2:30 గంటల వరకు కమోడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో, సీఎఫ్‌ఓలతో సమావేశమవుతారు. ఆ తర్వాత 2:30 నుంచి 3 గంటల వరకు డీపీ ఆర్కిటెక్ట్స్ సంస్థ ప్రతినిధులతో లోకేష్ భేటీ అవుతారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది.

# నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

## సిఐఐ బిజినెస్ సమ్మిట్‌కు హాజరు

**విజయవాడ, మే 10,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఢిల్లీలో పర్యటించనున్నారు. నేడు హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు. సిఎం ఉదయం 11.30 గంటలకు హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, నిధులకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులతో సిఎం చర్చించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రపంచబ్యాంకు ప్రతినిధులు సిఎంతో సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటలకు హోటల్ తాజ్ ప్యాలెస్‌లో భారత పరిశ్రమల సమాఖ్య బిజినెస్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు. అనంతరం ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్రదేవ్ సహా నీతిఆయోగ్ సభ్యులతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. సోమవారం రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు.

# 'కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలి'

**విజయవాడ,మే 10,ప్రభాతవార్త, ప్రతినిధి:** కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది కేంద్రం ఎరువులపై సబ్సిడీని పెంచి ధరలు పెరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఉన్న ధరలపై సుమారు 20 శాతం వరకు పెంచి రైతులపై అదనపు భారం మోపారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.బలరాం, ఎం.హరిబాబులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 20:20 ఎరువు బస్తా ధరను రూ.1500 నుంచి రూ.1800కు పెంచారని, ఇదే విధంగా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగినట్లు తెలిపారు.



# పేద ముస్లిం స్టూడెంట్లకు ఉచిత విద్య

## కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ చదువుకు ప్రభుత్వ సాయం: మంత్రి అనగాని

**విజయవాడ మే 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ చదవబోయే పేద ముస్లీమ్ విద్యార్థులకు సువర్ణ అవకాశం కల్పించిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆయన కార్యాలయం నుంచి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం ఆర్థిక స్తోమతలేని పేద ముస్లిం విద్యార్థులకు చదువుకునేందుకు సహాయం అందజేస్తుందని తెలిపారు. వారికి కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా ఉచితం అందిస్తోందన్నారు. ఉచిత హాస్టల్ భోజనం పాఠ్యపుస్తకాలు, బోధనతోపాటు ఐఐటి-జీ, నీట్, ఎంసెట్ లకు ప్రత్యేక కోచింగ్. తెల్లకార్డు కలిగి స్టేట్ బోర్డుల్లో 450 మార్కులు, సీబిఎస్‌ఇలో 75శాతం కంటే ఎక్కువ వచ్చిన విద్యార్థులకు అవకాశం కల్పించిందన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా పేద ముస్లీమ్ విద్యార్థుల ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 12వ తేదీనే ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని తెలిపారు. సంక్షేమ ప్రదాత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ముస్లీమ్‌ల సంక్షేమానికి కూటమి >>2

# నాలుగు రోజులు వర్షసూచన

**విజయవాడ మే 10 ప్రభాతవార్త ప్రతినిధి:** బీహార్ నుండి జార్ఖండ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌ల మీదుగా కోస్తాంధ్ర తీరప్రాంతం వరకు ద్రోణి కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీలంక ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. వీటి ప్రభావంతో కోస్తాంధ్రలో గురువారం వరకు, రాయలసీమలో మంగళవారం వరకు విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 30-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలన్నారు. పాత భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో వర్షం పడేటప్పుడు రైతులు, పశు కాపరులు చెట్ల క్రిందకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు.

# పిపిపి ద్వారా రెండేళ్లలో 2,500 ఎంబిబిఎస్ సీట్లు

## ఆ ఆసుపత్రుల్లోని 70 శాతం పడకలు పేదలకు ఉచితవైద్యం: మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ మే 10 ప్రభాతవార్త ప్రతినిధి:** పిపిపి విధానం ద్వారా రెండేళ్లలో 2500 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పిపిపి ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేటాయించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్సీ నేతలపై తీవ్ర విమర్శలు చేసారు. ఆనాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా చేసారు. విద్యా, వైద్య రంగాలను జగన్ సర్కార్ నాశనం చేసిందనీ ఆరోపణ. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టింది వైసీపీయేనని ఫైర్. పిపిపి విధానంతోనే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం. వైఎస్సార్సీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. వైద్య రంగంలో వాస్తవాలు ఇవి ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారంచుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ఎపికి >>2

వార్త

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికీ, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.

- ఎమర్సన్

# బంగ రాజకీయాల్లో కొత్త మలుపు!

ఎన్‌డిఎకు నేతృత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఇప్పుడు పశ్చిమ బంగ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పింది. శనివారం ఉదయం ఘడియల్లో సువేందు అధికారి ప్రమాణస్వీకారంతో కొత్తగా కొలువు తీరింది. భారతీయ జనతాపార్టీకి మూలబిందువైన భారతీయ జనసంఘ్ పార్టీకి ప్రాణప్రతిష్ట చేసిన వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ బెంగాల్ వాసి. 1951లో ఏర్పడిన ఈ జనసంఘ్ పార్టీయే 1980లో భారతీయ జనతాపార్టీగా రూపాంతరం చెందింది. ఒక్కో రాష్ట్రంలోనూ ప్రభుత్వాలను ఏర్పరచుకుంటూ నిన్నమొన్నటి ఎన్నికలతో దాదాపు 21రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏర్పర్చుకుంది ఇంతకు ముందు ఎన్ని రాష్ట్రాలలో బిజెపి జైత్రయాత్ర సాగించినా 'పశ్చిమ బంగ' రాష్ట్రంలో జరిగిన అధికార మార్పిడికి ప్రత్యేక కారణముంది. నిన్నమొన్నటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అహంకారమేనని చాలా విశ్లేషణల్లో చెప్తుంటారు.కానీ అసలు సిసలుగా చెప్పుకోవాల్సింది ఆమె వ్యవహారశైలితోపాటు చెప్పుకోవాల్సినవి ఇంకా ఉన్నాయి.జాతీయ భద్రత, బెంగాల్‌లో చొరబాట్లు,గోవుల అక్రమ రవాణా వంటి అంశాలు ఆరాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. అందుకే ఈ రాష్ట్రాన్ని తన కనుసన్నల్లో నడిచే 'డబుల్ ఇంజిన్ సర్కార్' రాష్ట్రంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడింది. బెంగాల్‌లో తొలి బిజెపి ముఖ్యమంత్రిగా సువేందు అధికారి చరిత్ర సృష్టించారు. బెంగాల్‌ను సామాజిక అవలక్షణాలకు దూరంగా సాధారణ పరిస్థితికి తీసుకురావడానికి ఆయనకే పాలనా పగ్గాలు అప్పగించాల్సిన పరిస్థితి బిజెపికి అనివార్యం. ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లో జనతా భద్రత రీత్యా బిజెపి ముఖ్యమంత్రిని కొలువు దీర్చటమే తక్షణావశ్యకం. కొత్త ప్రభుత్వం వ్యక్తిగత అధికారం చుట్టూ తిరగకుండా 'నేను కాదు మనం' అనేభావనతో ప్రజలకు సేవ చేస్తుందని ప్రమాణస్వీకారానికి ముందు కాబోయే ముఖ్యమంత్రిగా సువేందు భరోసా ఇచ్చారు.గత తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు భయోత్పాతానికి గురయ్యారని ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఒకప్పటి మమతా బెనర్జీకి ఆయన వీర విధేయుడు అయినా ఆమె వైఖరిని వ్యతిరేకించారు. 2020 డిసెంబరులో బిజెపిలో చేరి ఆమె హయాంలోప్రతిపక్ష నాయకునిగా ప్రజలకు అండదండలిచ్చారు. మమతా బెనర్జీ 15 ఏళ్ల పరిపాలనలో ఆమెకు కేంద్ర ప్రభుత్వంతో తగాదాలే సరిపోయాయి. సజావుగా పరిపాలన చేయడం కన్నా ప్రతి విషయంలోనూ వివాదాస్పదంగా వ్యవహరించేవారు.. ఎన్నికల ముందు ఆమె నిర్వహించిన పాత్ర బెడిసికొట్టింది. ఏది చేసినా డ్రమెటిక్‌గా చేయాలనుకునే తీరు బంగ ప్రజలకు నచ్చలేదు. ఎన్నికల కమిషన్ విస్తృత ఓటర్ల తనిఖీ ప్రక్రియను 'సర్' కార్యక్రమంగా చేపట్టారు. దానిని ఆమె పూర్తిగా వ్యతిరేకించింది. చివరికి వ్యక్తిగత ధోరణిలో వ్యాఖ్యానాలు, చాలెంజీలు విసరడం ప్రజలు అంగీకరించలేదు బెంగాల్‌లో పరిశ్రమలవృద్ధి చెప్పుకోదగినంతగా లేదు.రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాస్పద ధోరణి కారణంగా పెద్దగా పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదు.పాలకులపై నమ్మకం సన్నగిల్లింది.పాలక వర్గంపై అవినీతి ఆరోపణలువచ్చాయి. రాజకీయ హింస చెలరేగింది. 2 దశాబ్దాల క్రితం కమ్యూనిస్టులు పరిపాలించిన నేలపై మమతా బెనర్జీ గట్టిగానే పోరాడారు. ఆమె దూకుడును బట్టి సత్పరిపాలన అందిస్తారనే ఆశపడినప్రజలకు అడియాసే మిగిలింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు జమ అయింది. ప్రజలు మార్పుకోరుకున్నారు. అందుకు తగినట్లుగానే ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలు తమ విజయంపై ప్రభావితం చేసిందని ఆమె గొంతెత్తి అరిచారు. ఓటమి మిగిలాక కూడా ఆమె గద్దెదిగనన్నారు. రాజీనామా చేయను గాక చేయనన్నారు. మొంటి పట్టుపట్టారు. చివరికి అసెంబ్లీ రద్దుచేసి ఇకఆమెతో పనిలేదని గవర్నర్ చెప్పాల్సి వచ్చింది. పరాజయాన్ని ప్రజల తీర్పును హుందాగా అంగీకరించే సంయమనం కోల్పోయారు. ఎన్నికల ముందొకసారి 'ఐప్యాక్' ప్రతినిధులపై ఇ.డి దాడులు జరిపినప్పుడు మమత వ్యక్తిగత ప్రతిష్టకు పోగా సుప్రీంకోర్టు మందలించిందన్న అపప్రధ పొందారు. ఇవన్నీ ఆమె పట్ల ఏకుమేకులయ్యాయి.బంగ రాజకీయ చరిత్రలో 2026ఎన్నికలు ఒక మార్పు. 'సర్' అనే విస్తృత ఓటర్ల గుర్తింపు ప్రక్రియే ఒక ముఖ్య సంస్కరణ. సంక్షేమ పథకాలద్వారా గ్రామీణ మహిళలు, రైతులు పేద వర్గాలపై మొదట్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభావితం చూపింది. ప్రధానంగా యువత సంక్షేమం కాదు. ఉద్యోగాలు కావలన్న నినాదంతో నిరుద్యోగులు ప్రభుత్వంపై ఎదురుతిరిగారు. తమ వద్దనున్న ఓటు హక్కుతో ప్రభుత్వాన్ని మార్చదలచుకున్నారు. అదే చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడంతో కలిగిన నష్టాలను చవిచూసిన జనం ఈసారి బిజెపికి పట్టం కట్టారు. పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఆదినుంచీ భావోద్వేగాలు, ప్రాంతీయ గౌరవం, సాంస్కృతిక సౌరభం వంటి అంశాలతో ముడిపడి ఉన్నాయి. వాటిని గౌరవిస్తూ కొత్త ప్రభుత్వం పాలనలో ముందుకు సాగాలి. అధికార మార్పు ప్రతీకార రాజకీయాలకు చోటివ్వకుండా ఉన్నప్పుడే బంగ రాజకీయాలు రాణిస్తాయి. ఒకప్పుడు భారతదేశ వాణిజ్యానికి తలమానికంగా ఉన్న కోల్‌కత్తా నుంచి పరిశ్రమలు తరలివెళ్లిపోయాయి. మళ్లీ పెట్టుబడుల సమన్వయంతో పరిశ్రమలు రాగలిగితే నిరుద్యోగ సమస్య తీరగలదు. ఏది ఏమయినా పారదర్శక పాలనను బంగప్రజలు కోరుకుంటున్నారు.కొత్త ప్రభుత్వం ప్రజల్లో వివిధ సామాజిక అంశాలపట్ల విశ్వాసం కల్పించినప్పుడే బెంగాల్ సర్వతోముఖాభివృద్ధిగా సాగుతుంది.



యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు. ఫలితం ఏమిటనే అందరూ ప్రశ్నిస్తారు.

సెనెకా



పనులను చేయడంలో రహస్యం ఒకటుంది. అదేమిటంటే ఆ పనుల్ని వాయిదా వేయడం కాదు. వెంటనే చేయడం.

ఆడమ్‌స్మిత్

# ఫీజుల దోపిడీకి కళ్లెం ఇంకెప్పుడు?

**ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ విద్యా రంగంపై నియంత్రణ కోల్పోయిన పాలకులు దానిని కార్పొరేట్ శక్తుల చేతుల్లో వ్యాపార వస్తువుగా మారనిచ్చారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉచిత పథకాలపై చూపుతున్న శ్రద్ధ విద్య, వైద్యం వంటి ప్రాథమిక రంగాలపై కనిపించడం లేదు. ఉచిత, నాణ్యమైన విద్య కోసం ప్రజల్లో మరో చైతన్య పోరాటం రావాల్సిన అవసరం ఉంది. విద్యారంగం లోని ఈ వ్యాపారీకరణ, కార్పొరేటీకరణకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వాలే పూర్తి బాధ్యత తీసుకోవాలి. విద్యను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చి అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధ్యమవుతుంది. అదే నిజమైన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది.**



మేకిరి దామోదరం

భారతదేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ మాత్రమే కాదు పలు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులు తల్లిదండ్రులకు షాక్‌కు గురిచేస్తున్నాయి. అగ్రశ్రేణి స్కూళ్లని చెప్పుకునే కొన్ని విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి ఏడాదికి లక్షలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ భారీ ఫీజులను చూసి తల్లిదండ్రులు, మేధావులు, విద్యావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలోని ఐవీ లీగ్ అండర్‌గ్రాడ్యుయేట్ ట్యూషన్ ఫీజులు లేదా యూరప్‌లోని ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూళ్ల ఫీజులకు సమానంగా ఇక్కడ ఫీజులు ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. భారతదేశంలో విద్య క్రమంగా వ్యాపార వస్తువుగా మారిపోతోంది. కార్పొరేట్ శక్తుల ప్రవేశంతో విద్యారంగంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పలు బడా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం తల్లిదండ్రుల నడ్డి విరుస్తోంది. చాలామంది తల్లిదండ్రులు తమ వార్షిక ఆదాయానికి మించి పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రపంచంలోని సింగపూర్, దుబాయ్, న్యూయార్క్ వంటి నగరాల్లో ఉన్న స్కూల్ ఫీజులతో సమానంగా భారత దేశంలో ఫీజులు వసూలు చేస్తున్నా అందుకు తగ్గట్టుగా భారతీయ తల్లిదండ్రుల ఆదాయాలు మాత్రం లేవు. అంతేగాక, లక్షల్లో ఫీజులు చెల్లిస్తున్న పిల్లలకు అందుకు తగిన విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు కూడా అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలపై కఠిన నియంత్రణ ఉండాలని విద్యావేత్తలు, నిపుణులు సూచిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి ఫీజులు భరించే ఆర్థిక స్థోమత భారతీయ కుటుంబాలకు లేకపోయినా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వారిని ఆ దిశగా నెట్టేస్తోంది. విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ శక్తులు, వాటిని నియంత్రించడంలో విఫలమవుతున్న ప్రభుత్వాలే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలో చాలామంది తల్లిదండ్రులు తమ వార్షిక ఆదాయంలో 50శాతం నుంచి 130 శాతం వరకు పిల్లల స్కూల్ విద్య కోసం ఖర్చు చేస్తున్నారనే అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంటే కొన్ని సందర్భాల్లో వార్షిక ఆదాయం కంటే ఎక్కువ మొత్తాన్ని విద్య కోసం వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మన దేశంలో అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో భారీ ఫీజులు వసూలు చేస్తున్న అనేక స్కూళ్లలో మౌలిక వసతులు మాత్రం ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ఒక తరగతి గదిలో సగటున 35 నుంచి 40 మంది విద్యార్థులు కూర్చోవాల్సి వస్తోంది. స్విమ్మింగ్ పూల్స్, ల్యాబ్‌లు, ఆడిటోరియంలు ఉన్నప్పటికీ వాటిని పరిమితికి




మించి విద్యార్థులు వినియోగించాల్సిన పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ ప్రమాణాల విద్య అని ప్రచారం చేస్తున్నా.. ఉపాధ్యాయుల శిక్షణ, బోధనా విధానాలు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విదేశాల్లోని అనేక ఇంటర్నేషనల్ స్కూళ్లలో ఒక తరగతి గదిలో 15నుంచి 20 మంది విద్యార్థులు మాత్రమే ఉంటారు. ఫీజులకు తగినట్టుగా సదుపాయాలు, వ్యక్తిగత శ్రద్ధ, నాణ్యమైన విద్య అక్కడ విద్యార్థులకు అందుతుంది.రాష్ట్రంలోనూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులను పెంచకుండా నియంత్రిస్తామనే మాటలు సంవత్సరాలుగా వినిపిస్తున్నా అవి ఆచరణలోకి రావడం లేదు. మరో విద్యాసంవత్సరం ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నప్పటికీ, ఫీజుల నియంత్రణపై స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంతో తల్లిదండ్రుల గుండెల్లో ఆందోళన పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా ఫీజుల నియంత్రణ కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా చట్టపరమైన చర్యల విషయంలో మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదు. దేశంలోని అనేక నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లోనే స్కూల్ ఫీజులు అధికంగా ఉన్నాయని కొన్నిఅధ్యయనాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలోని కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ఇంజినీరింగ్ విద్యకు సమానంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నియంత్రణ లేకపోవడంతో కొన్ని చోట్ల ప్రతి ఏడాది 20నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పిస్తామని హైకోర్టులో అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలుఉన్నాయి. విద్యా హక్కు చట్టం–2009లోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు 25శాతం సీట్లను బలహీన వర్గాలు, అనాథలు, ఎయిడ్స్ బాధిత కుటుంబాల పిల్లలకు కేటాయించాలి. ఇందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తిరిగి చెల్లించవచ్చు. దేశంలోని పలు రాష్ట్రాలు ఇప్పటికే ఈ నిబంధననుఅమలు చేస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం సవరణల పేరుతో అమలు నిర్లక్ష్యానికి గురవుతోంది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సమిష్టి బాధ్యతగా రాజ్యాంగంలో పొందుపరిచాయి. ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ విద్యా రంగంపై నియంత్రణ కోల్పోయిన పాలకులు దానిని కార్పొరేట్ శక్తుల చేతుల్లో వ్యాపార వస్తువుగా మారనిచ్చారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉచిత పథకాలపై చూపుతున్న శ్రద్ధ విద్య, వైద్యం వంటి ప్రాథమిక రంగాలపై కనిపించడం లేదు. ఉచిత, నాణ్యమైన విద్య కోసం ప్రజల్లో మరో చైతన్య పోరాటం రావాల్సిన అవసరం ఉంది. విద్యారంగంలోని ఈ వ్యాపారీకరణ, కార్పొరేటీకరణకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వాలే పూర్తి బాధ్యత తీసుకోవాలి. విద్యను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చి అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధ్యమవుతుంది. అదే నిజమైన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ●

# లోపాలను తొలగిస్తేనే మూడో డిస్కమ్ సక్సెస్

గువ్వల పవన్ కుమార్

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ.ఎమ్ఎస్.నం.44 ప్రకారం మూడో డిస్కమ్ ఏర్పాటు నిర్ణయం విద్యుత్ రంగంలో ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడం, ముఖ్యంగా వ్యవసాయం, లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ వంటి సబ్సిడీ వినియోగదారులకు సేవలను అందించడం అనే లక్ష్యంతో తీసుకోబడింది. ప్రస్తుతం రాష్ట్రంలో టిజిఎస్‌పిడిసిఎల్ 15జిల్లాలు, టిజిఎన్‌పిడిసిఎల్ 18 జిల్లాలకు సేవలు అందిస్తుండగా, కొత్త డిస్కమ్‌కు సుమారు 29 లక్షలకుపైగా కనెక్షన్లు బదిలీ చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు సూచిస్తున్నాయి. ఈ పరిమాణంలో సంస్థాగత మార్పు తీసుకురావడం చిన్న విషయం కాదు.అందుకే ప్రభుత్వం స్పష్టంగా విధానపరమైన మార్గదర్శకాలను అమలు చేయాలని, సంబంధిత వర్గాలతో చర్చలు జరిపి సందేహాలను నివృత్తి చేయాలని సూచించింది. అయితే ఈ కీలక దశలో ఉన్నతాధికారులు అనుసరిస్తున్న విధానం బాధాకరం. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలలో ముఖ్యంగా ఉద్యోగుల వ్యవహారాల్లో స్పష్టత, పారదర్శకత అవసరమని పరోక్షంగా వెల్లడైంది. మూడో డిస్కమ్‌కు సుమారు 2,000 మంది సిబ్బంది అవసరమని అంచనా వేసి, వారిని ప్రస్తుత సంస్థల నుంచి బదిలీ చేయాలని ప్రణాళికలో పేర్కొనబడింది. కానీ అదే సమయంలో ఖాళీ అయ్యే పోస్టులను తొలగించాలనే నిబంధనను ఉన్నతాధికారులు ఒక సాధనంగా ఉపయోగించుకుంటూ, మాతృ సంస్థల కేడర్ నిర్మాణాన్ని క్రమంగా తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇది సంస్కరణ కంటే సంస్థల బలహీనతకు దారి తీసే చర్యగా కనిపిస్తోంది. ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే, కొత్త డిస్కమ్ ఏర్పాటు కోసం అవసరమైన పోస్టులను ప్రభుత్వం నుంచి కొత్తగా మంజూరు చేయించుకోవచ్చు. అలాంటి చర్య తీసుకుంటే ప్రస్తుత విద్యుత్



సంస్థలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదు. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఉన్నతాధికారులు అనుసరిస్తున్న విధానం వేరే దిశలో ఉంది. ఇప్పటికే ఉన్న పోస్టులను మళ్లించడం, ఉద్యోగులను ఆకర్షించడానికి ప్రమోషన్లు ఆఫర్ చేయడం వంటిచర్యలు తక్షణంగా సిబ్బంది కొరతను తీర్చినప్పటికీ, చట్టపరమైన సంక్లిష్టతలను సృష్టించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా సేవా నియమావళి, కేడర్ నిష్పత్తులు, సీనియారిటీ వంటి అంశాలు పూర్తిగా పక్కన పడుతున్నాయి. ఇందులో అత్యంత ఆందోళనకరమైన విషయం మాతృ సంస్థలలో పోస్టుల రద్దు. ఒకసారి పోస్టులను రద్దు చేస్తే, ఆ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ అవకాశాలు మూసుకుపోతాయి. ఇది ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఉన్న ప్రమోషన్ నిష్పత్తులు, నియమాలు దెబ్బతినడంతో వారి కెరీర్ పురోగతి నిలిచిపోయే ప్రమాదం ఉంది. దీని ప్రభావం ఉద్యోగులపై మాత్రమే కాకుండా, సేవల నాణ్యతపై కూడా పడే అవకాశం ఉంది. ఇక ఉద్యోగ సంఘాల పాత్రను పరిశీలిస్తే, వారు ఈ సంస్కరణకు వ్యతిరేకంగా నిలవడం లేదు. వారి ప్రధాన డిమాండ్ ఒక్కటే న్యాయం జరగాలి, సేవా నియమావళి పాటించాలి. భవిష్యత్తు ప్రమోషన్ అవకాశాలు దెబ్బతినకూడదు. తగిన ప్రమోషన్లు కల్పించి, కేడర్ నిర్మాణాన్ని కాపాడితే, మూడో డిస్కమ్‌కు సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టంగా తెలిపారు. అంటే సమస్య సంస్కరణలో కాదు, దాని అమలులో ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణం స్పందించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగ సంఘాలతో సార్థక చర్చలు జరిపి, వారి ఆందోళనలను పరిష్కరించి, కొత్త పోస్టులకు ప్రభుత్వ అనుమతి తీసుకుని, పారదర్శక విధానంతో ముందుకు వెళ్లాలి. లేకపోతే మూడో డిస్కమ్ ఏర్పాటు అనే మంచి ఉద్దేశ్యం, అమలు లోపాల కారణంగా ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయంగా మారిపోతుంది. సంస్కరణలు విజయవంతం కావాలంటే అవి న్యాయం, నిబంధనలు, విశ్వాసం అనే మూడు సూత్రాలపై నిలవాలి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఈ మూడు సూత్రాలను విస్మరిస్తున్నాయి. ●



## ప్రజావాక్కు

### మాతృభాషపై తప్పుతున్న పట్టు

మార్చినెలలో జరిగిన పదోతరగతి పరీక్షలో మాతృభాషైన తెలుగు సబ్జెక్టులో 41.3 శాతం విద్యార్థులు తప్పారు. బాలికలు కంటే బాలురే ఎక్కువ మంది ఫెయిలవ్వటం గమనార్హం.ఈ నేపథ్యంలో బాలురకు మాతృభాష పట్ల ఏ మాత్రం అనురక్తి లేదని తేటతెల్లమౌతోంది.ఈ విద్యాసంవత్సరంలో మన రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలను 6,17,827 మంది రాయగా 5,26,677మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.అందులో ప్రభుత్వ పాఠశాలలలో చదివిన బాల, బాలికలు అత్యధిక మార్కులు, ర్యాంకులు సాధించటంతో తల్లిదండ్రులందరూ సంతోష పడ్డారు. కానీ పదో తరగతి పరీక్షలలో తప్పిన వారిలో అత్యధిక మంది తెలుగుసబ్జెక్టులో తప్పటం తెలుగు భాషా వేత్తలు, భాషాభిమానుల హృదయాలను తీవ్ర నిరాశ పరుస్తోంది. రాష్ట్రంలో ఐదుకోట్ల మందికి మాతృభాషైన తెలుగు సబ్జెక్టులో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సైతం ఫెయిలవ్వటం శోచనీయం.

- జి.సూర్యనారాయణ, కృష్ణాజిల్లా

### ఇలాంటి వ్యక్తులు గవర్నర్ పదవికి అనర్హులు

తమిళనాడులో ప్రజాస్వామ్యం ఖూనీయవుతుంది.గవర్నర్నును తక్షణమే తొలగించాలి. 108మంది శాసన సభ్యులు ఉన్న టీవీకే పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పరచమని ఆహ్వానించాలి. ఆపార్టీ నాయకుడు విజయ్ రెండుసార్లు వెళ్ళి గవర్నరును కలిసినా కూడా 118సభ్యుల లిస్ట్ నాకు చూపమని అడగడం ఆయన అహంకారానికి నిదర్శనం. మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆహ్వానించాలి అని చెప్పాడు. విజయ్‌కు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తరువాత మీ బలాన్ని నిరూపించుకో అనిగవర్నరు చెప్పాలి.నిరూపించుకుంటే కొనసాగుతారు. లేదంటే రాజీనామా చేస్తాడు. 'బొమ్మై కమిషన్ తీర్పులో సుప్రీం కోర్టు కూడా చెప్పింది.మరి తమిళనాడు గవర్నరు ఇలా ప్రవర్తించటం అపదవిని దుర్వినియోగ పరచట మే అవుతుంది.

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### మనం అభివృద్ధి చెందాలి

దేశంలో దినదిన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానరంగంతోపాటు సమాజంలో జరుగుతున్న విషయాలను క్రోడీకరించి భవిష్యత్ జీవితంలో మలచుకోవాల్సిన అవసరాలకుఅనుగుణంగా మనంనిరంతరంశ్రమిస్తేనే అందరితోపాటు ముందంజలో ఉంటూఅభివృద్ధి చెందగలం.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### భారీ క్లైమాక్స్ దిశగా విజయ్ 'సర్కార్'

తమిళ హీరో విజయ్ సినిమా 'సర్కార్' అని ఒకటిఉంది. అది ఎలా ఉందో తెలీదు కానీ ఇప్పుడాయన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మంచి పనితీరు కనపరిచి, సర్కారు ఏర్పాటు చేసే దశకు వచ్చాక క్లైమాక్స్ సీను పలు మలుపులు తిరుగుతూ వస్తోంది. భారీ క్లైమాక్స్ తర్వాత ఆయన హీరోగా వస్తారా, ఒక ప్రధాన పాత్రగా సరిపెట్టుకుంటారా అన్నది ఊహించనలవి కావడంలేదు. అయితే ఈ సీను వరకూ ఆయన సోలో సూపర్ స్టార్‌గానే ఉన్నారు. తమిళనాడులో దశాబ్దాలుగా రెండు పార్టీలే అధికారాన్ని మార్చి మార్చి అందుకుంటున్నాయి. ఈసారి మూడో ప్రత్యామ్నాయంగా విజయ్ టీవీకే పార్టీ స్థాపించి, పొత్తుల్లేని సింగిల్ పార్టీగా ఎన్నికల్లో పోటీ చేసి, సంఖ్యాబలంలో అతిపెద్దపార్టీగా గెలిపించుకున్నాడు. సినిమా తెరను మించి మసాలా పంచుతున్న తమిళ రాజకీయాల క్లైమాక్స్ ఘట్టం ప్రజలకు మాత్రం రుచించనిది.

- డా.డి. వి. జి. శంకరరావు, విజయనగరం

### దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యివాడకంపై వెలువడిన వాస్తవాలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన దినేష్ కుమార్ ఏకసభ్య కమిషన్ నివేదిక ప్రకారం, గతప్రభుత్వ హయాంలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే సుమారు 70 లక్షల కిలోల నెయ్యిని సేకరించడం దిగ్భ్రాంతికరం. ఈ నెయ్యిలో వనస్పతి వంటి కూరగాయల కొవ్వులు ఉన్నాయని ప్రయోగశాల నివేదికలు స్పష్టం చేసినప్పటికీ, ఆ విషయాలను తొక్కిపెట్టడం అత్యంత విచారకరం. తొలుతనెయ్యి స్వచ్ఛతను పరీక్షించడానికి ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐసూచించిన 'సిటోస్టెరాల్'పరీక్షావిధానాన్ని అమలు చేయాలని అధికారులు భావించినప్పటికీ, ఆ తర్వాత ఆ నిర్ణయాన్నివెనక్కి తీసుకోవడం అనుమానాలకు దారితీసింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇంటర్ విలీనం వద్దు

ప్రస్తుతం ఉన్న ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో కలపాలని ఆలోచన సరికాదు.గతంలో 7వ తరగతికి బోర్డు ఎక్జామ్ ఉండేది.ప్రస్తుతం దానిని రద్దుచేసి 10వ తరగతిని బోర్డు ఎగ్జామ్ కొనసాగుతుంది. ఇంటర్ విద్య పాఠశాల విద్యలో కలపడం వలన పోటీ తత్వం తగ్గుతుంది. ఇంటర్మీడియట్ విద్యార్థతతో ఉద్యోగ పోటీ పరీక్షలు రాసేవారు ఆసక్తి లేకుండా ఉంటారు. జూనియర్ లెక్చరర్‌గాఎన్నికైన వారు నిరుత్సాహం పడతారు.

-రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు!

బొల్లిముంతసాంబశివరావు

నేపాల్లో కేపీశర్మ ఓలీ ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి వెడల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.ఓలీ పాలనలో ఉపాధిలేమి, నిరుద్యోగం వల్ల యువతలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది.ఉపాధిలేమితో సతమతమవుతున్న యువతలో తిరుగుబాటు ఆలోచన మొదలైంది. జెన్జెడ్ పేరుతో కేపీ శర్మ ఓలీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ యువత ప్రదర్శనలు చేపట్టారు. ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించినా ప్రదర్శనలు తీవ్రమైనాయి. ప్రభుత్వం ఉద్యమకారులపై జరిపిన కాల్పుల్లో 19మంది మరణించారు.జెన్జెడ్ ఉద్యమకారులకు దేశమౌలిక సమస్యల వెడల అవగాహనలేదు. యువత ఆందోళన ప్రధాని, మంత్రుల ఇళ్లముట్టడి రూపం తీసుకోవడంతో చివరికి ఓలీప్రభుత్వం రాజీనామా చేసింది. ఆ తర్వాత మార్చి5,2026లో జరిగిన ఎన్నికల్లో జెన్జెడ్‌మూమెంట్/ప్రొటెస్ట్ పేరుతో ఎన్నికల్లో పాల్గొన్న యువత విజయం సాధించారు.మార్చి 27న బాలేంద్రషా ప్రధానిగా ప్రభుత్వం ఏర్పడింది. బాలేంద్ర షా ప్రభుత్వం ప్రజల మౌలికసమస్యలను ఎలా పరిష్కరిస్తుందో చెప్పలేదు. మౌలికసమస్యల వెడల ప్రభుత్వానికి అవగాహనలేదని అది తెలియచేస్తున్నది. నేపాల్ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు, సాగు భూమి, ఉపాధి, నిరుద్యోగం,పేదరికం. ఈసమస్యలు పరిష్కారం కాకుండా దేశాభివృద్ధి ముందుకుసాగదు. నేపాల్ వ్యవసాయిక దేశం. దేశంలోని 62శాతం కుటుంబాలు,వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. 2021- 22 లెక్కల ప్రకారం దేశ జనాభాలో 77శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ గణాంకాల ప్రకారం సుమారు 2.89 మిలియన్ల రైతు కుటుంబాలు 12 లక్షల హెక్టార్ల భూమికి సాగునీటి సౌకర్యం పొందారు. సాగు నీరు అందే భూమి చాలాతక్కువ. జలవనరులు అపారంగా ఉన్నా అత్యధిక భూములకు నీటిసౌకర్యం లేకపోవడానికి కారణం ప్రాజెక్టుల నిర్మాణం చేయకపోవడమే. నేపాల్ సగటు కుటుంబ భూమి విస్తీర్ణం 0.54హెక్టార్లు. పెద్ద రైతుల వద్ద5 హెక్టార్ల పైగా ఉంది. అసలు భూమి లేని కుటుంబాల సంఖ్య 12,13,812గా తాజా కమిషన్ నివేదిక డేటా తెలియచేస్తున్నది. భూకేంద్రీకరణ పెద్దఎత్తున లేకపోయినా,నేపాల్ భౌగోళిక పరిస్థితుల్లో అది ఎక్కువగానే గుర్తించాలి.భూమి వ్యత్యాసాలు సామాజిక, ఆర్థిక అసమానతలకు దారితీసింది. ప్రభుత్వాల భూసంస్కరణల చట్టాలు, ఆచరణలో అమలు జరగలేదు. భూసమస్య నేపాల్ ప్రజల ముఖ్యమైన మౌలిక సమస్యగా నేటికీ ఉంది. ఇది పరిష్కారం కావాలి. నేపాల్ ప్రజలు తీవ్రమైన ఉపాధిలేమి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ సమస్య యువతను వెంటాడుతోంది.2025-26 సంవత్సరాల్లో నిరుద్యోగరేటు 20శాతం కన్నా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో79శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరిలో నిరుద్యోగం 24.66శాతంగాఉంది. దేశంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల ప్రతిరోజు వేలాది మంది యువత గల్ఫ్ దేశాలకు, మలేసియా,భారతదేశాలకు వలసలుపోతున్నారు. నేపాల్ ఆర్థికవ్యవస్థకు వలస ప్రజలు పంపే డబ్బులు, ఆ దేశ జీడీపీలో 1/3ఉందంటే వలసల తీవ్రత తెలుపుతున్నది. వలసవెళ్లిన వారు అనధికార లేదా అసంఘటిత



రంగంలో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురౌతున్నారు. విద్యా వ్యవస్థకు, పరిశ్రమల అవసరాలకు మధ్య సమన్వయం లేకపోవడం వల్ల చాలామంది పట్టభద్రులు ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత నిరాశ, నిస్పృహలోజీవిస్తున్నారు. నేపాల్లో పేద, ధనిక వ్యత్యాసాలు తీవ్రంగా ఉన్నాయి. దేశజనాభాలో 10శాతంగా ఉన్న ధనిక కుటుంబాలు జాతీయసంపదలో 39.1శాతం సంపద కలిగి ఉంటే, దిగువ అత్యల్పంగాఉన్న 10శాతం ప్రజలవద్ద 2.6సంపద మాత్రమే ఉంది. ఇది ఆ దేశంలో ఆర్థికవ్యత్యాసాలకు అద్దంపడుతున్నది.పేదరిక తీవ్రతను తెలియచేస్తున్నది.ఈదేశంలో అపారంగా సహజవనరులు న్నాయి.ఇనుప ఖనిజం,రాగి,జింక్,కోబాల్టురియు బంగారం లాంటి లోహాలున్నాయి. ఇవికాకుండా సున్నపురాయి, మాగ్నసైట్, మార్బుల్, గార్నెట్మరియులూర్మాలిన్, క్వార్ట్జ్ మొదలైన రత్నాల నిల్వలున్నాయి. వీటిని దేశప్రయోజనాలకు ఉపయోగించే విధానాలు అమలు జరపడంలో దేశ పాలకులు విఫలం అయ్యారు. అంతేకాకుండా ఖనిజసంపద మైనింగ్ రంగాన్ని ప్రైవేటీకరించడం అనేది ఆ దేశ ఆర్థిక సంస్కరణల్లో అనేక మార్పులు తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థికసరళీకరణ విధానాల్లో భాగంగా, నేపాల్లో కూడా పాలకులు ఆ విధానాలు అమలు జరిపారు.1990ల నుండి ప్రభుత్వరంగ సంస్థలను,ప్రైవేట్ రంగానికి అప్పగించడం ప్రారంభం అయింది. నేపాల్లోని అన్ని ఖనిజవనరులు ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉన్నా, ప్రైవేట్ కంపెనీలకు ఖనిజాలను వెలికితీసే హక్కును (లైసెన్సు) ప్రభుత్వాలు కల్పించాయి. అందుకోసం మైనింగ్ నియంత్రణ 1985నాటి గనుల చట్టం1999నాటి గనుల, ఖనిజాల నియమాల ద్వారా జరుగుతున్నది. ప్రభుత్వరంగసంస్థలను ప్రైవేటీకరణ ప్రక్రియ చేపట్టింది. 2025-26 సంవత్సరం నాటికి సుమారు 40 ట్రిలియన్ నేపాలీ రూపాయల విలువైన రాయి,ఇతర ఖనిజ నిక్షేపాలు దేశం కలిగి ఉంది. నేపాల్ ఆర్థికవ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల, విదేశీ కంపెనీల ప్రభావం పెరుగుతూ ఉంది. విదేశీపెట్టుబడుల్లో 59.7శాతం పారిశ్రామికరంగంలో ఉంటే, 30శాతం జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో, 29.4శాతం తయారీ రంగంలో ఉన్నాయి. నేపాల్లో 58దేశాలు పెట్టుబడులు పెడుతున్నాయి.ముఖ్యంగా భారతదేశం,చైనా, యూరప్ దేశాలనుంచి పెట్టుబడులు ఎక్కువగా ఉన్నాయి. పెట్టుబడులకోసం నేపాల్ పాలకులు 100శాతం విదేశీ యాజమాన్యానికి అనుమతి ఇస్తున్నారు. వచ్చే లాభాలను ఎటువంటి ట్యాక్సులు లేకుండా వారి స్వదేశాలకు తరలించుకుపోయే అవకాశం కల్పించింది. ఆవిధంగా నేపాల్ పాలకులు విదేశీ పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడుతూ వస్తున్నారు. ఫలితంగా విదేశీపెట్టుబడిదారుల ఆధిపత్యం నేపాల్లో కొనసాగుతూ ఉంది. డెన్మార్క్, యూరోపియన్యూనియన్, చైనా వంటి దేశాల బహుళజాతి సంస్థలు నేపాల్ సహజవనరుల పట్ల దశాబ్దాలుగా కన్నువేశాయి.అనేక అంతర్జాతీయబ్రాండ్లు నేపాల్లో పనిచేస్తున్నాయి. వీటి స్థానిక విభాగాలను నేపాల్ వ్యాపారవేత్తలు లేదా మేనేజింగ్ డైరెక్టర్లు నిర్వహిస్తారు. ఈ సంస్థలు నేపాల్లో వ్యాపారాలు చేస్తూ లాభాలు తరలించుకుపోతున్నాయి. అవినీతి రూపుమాపడం గురించి మాత్రమే మాట్లాడుతూ, ఆ అవినీతిలోనే బాలేంద్రషాప్రభుత్వం కూరుకుపోతున్నది. అవినీతి ఆరోపణలతో పోలీసుతోసహా ఇద్దరు మంత్రులు పదవుల నుంచి వైదొలిగారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసింది. నెలాపదిరోజుల్లోనే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ప్రారంభం అయ్యాయి. ప్రజాసమస్యలు పట్టని బాలేంద్రషా ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులపైకేసులు బనాయిస్తున్నది.సోషలిస్టు ఆర్థికవిధానాలు,వర్గదృక్పథం లేని ఏ ఉద్యమం, ఏప్రభుత్వం వల్ల ఏ దేశంలో కూడా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కావు. ●

ong-5_ong-5.qxd 5/10/2026 11:53 PM Page 1



























ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వేళల్లో మార్పు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీగ్రీఎస్/ మీ కోసం) కార్యక్రమ సమయాల్లో జిల్లా యంత్రాంగం మార్పులు చేసింది. జిల్లాలో ఎండల తీవ్రత, అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# పౌరుషానికి ప్రతీక ఒంగోలు జాతి గిత్తలు: మంత్రి డోలా





**సంతనూతలపాడు, (మద్దిపాడు) మే 10, ప్రభాతవార్త**

పౌరుషానికి ప్రతీకగా ఒంగోలు జాతి గిత్తలు నిలిచాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మద్దిపాడు మండలం తెల్లపాడు దొడ్డవరం గ్రామంలో ఆదివారం రాత్రి ముగిసిన రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. మద్దిపాడు మండలం తెల్లపాడు దొడ్డవరం, గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్స వం,లో భాగంగా మల్లిపెద్ది రామకృష్ణ జ్ఞాపకార్థం ఈనెల ఏడో తేదీ నుండి పదో తేదీ వరకు రాష్ట్రస్థాయి ఎద్దుల బండ్ల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను నిర్వాహకులు కొండపల్లి పవన్ కుమార్, మలిపెద్ది రాజారావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో 18 జతలు ఎద్దులు పాల్గొన్నారు. ప్రతిరోజు పోటీ లు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రపంచంలోనే ఒంగోలు జాతి గిత్తలకు మంచి డిమాండ్ కలదని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి. ఎన్ విజయ్ కుమార్ తమ తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగు రోజులు పాటు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించిన విజేతలను వారు అభినందించారు. తదుపరి విజేతలకు మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు, కనిగిరి, శాసనసభ్యులు బి. ఎన్ విజయ్ కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండవ మురళీకృష్ణ తదితరులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షులు మండవ జయంతి బాబు, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు అలియాస్ పి. ఎస్. ఆర్. మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, టిడిపి నాయకులు జి.అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు..

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

**ఉలవపాడు, మే 10, ప్రభాతవార్త**

ఉలవపాడు శాఖ గ్రంథాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా ఆదివారం 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరితో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదివించి,భారత రామాయణాల గురించి అవగాహన కల్పించినట్లు గ్రంథ పాలకుడు కోటేశ్వరరావు తెలియజేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి సుచరితా రెడ్డి విద్యార్థులకు తినుబండారాలు అందించారు.

## నేడు డీలిమిటేషన్ పక్రియపై సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాలకు సంబంధించిన స్థానిక సంస్థల డీలిమిటేషన్ పక్రియ గురించి ఒంగోలులోని ఓల్డ్ జడ్పీ ఆఫీస్ ఎదురుగా గల బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపం నందు ఈనెల 11వ తేదీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, జనసేన పార్టీ రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థానిక సంస్థల డీలిమి టేషనన కమిటీ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇదే కమిటీలోని సభ్యులైన తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధ్యక్షులు టీసీ వరుణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీఐడీసీఓ చైర్మన్ వేములపాటి అజయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెద్దపూడి విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుదురు. కావున ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, పీఓసీలు, జనసేన పార్టీ తరుపున రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు నిర్వహిస్తున్న వారు, వీర మహిళలు, అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివి జన్/ వార్డు అధ్యక్షులు అందరూ తప్పక పాల్గొనా ల్సిందిగా బాలినేని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## విజయ్ ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ సంబరాలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఒంగోలులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు."జై కాంగ్రెస్","జై విజయ్" అంటూ నినాదాలు చేస్తూ తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇండియా కూటమి విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం విజయ్ సాధించిన విశేష విజయమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన సామాన్య వ్యక్తి అధికారంలోకి రావడం గర్వకారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎప్పటికప్పుడు అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకులకు అవకాశాలు కల్పించడం ద్వారా విజయ్ నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని కొనియాడారు. రాహుల్ గాంధీ ప్రోత్సాహం, కాంగ్రెస్ పార్టీ మద్దతుతోనే విజయ్ ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీపతి ప్రకాశం, ఈదా సుధాకర్ రెడ్డి, ఉద్దండి మల్లికార్జున్, దాసరి రవి, మన్నం ప్రసన్నరాజు, డాక్టర్ శ్రీపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- అక్షరాలు నేర్పిన గురువులకు, ఘన సన్మానం**

**బల్లికురవ, మే 10( ప్రభాతవార్త)**



అక్షరాలు నేర్పి, తమను అత్యున్నత స్థానాలకు చేర్చిన గురువులను గుర్తు చేసుకుంటూ, పాత స్నేహితులను కలుసుకోవాలని ఆత్రుత, ప్రేమ ,అభిమానం, వాత్సల్యంతో, విభిన్న వృత్తులలో స్థిరపడిన పాత విద్యార్థులంతా ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో సందడి చేశారు. 2003...2005 ఏడాదులకు సంబంధించిన బల్లికురవ ఉన్నత పాఠశాల ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. అలనాటి విద్యాలయంలోని మధురమైన అల్లరి వేషాలు, మరచిపోలేని జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనాన్ని సరికొత్త వేదికగా మార్చుకున్నారు. తమకు అక్షరాలు అందించిన సరస్వతి నిలయం అభివృద్ధిలో తాము భాగస్వాములం కావాలన్నా సంకల్పాన్ని తీర్మానించుకున్నారు. ఈ అద్భుతమైన సమ్మేళనంలో తమకు అక్షరాలు నేర్పిన ద్రోణాచార్యులు, రామబ్రహ్మం, రాఘవాచారి మనోహర రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ప్రత్యేక జ్ఞాపికలను వారికి అందజేశారు. అనిర్వచనీయమైన అనుభూతులను నెమరు వేసుకుంటూ , గురువులకు పాదాభివందనం చేస్తూ, ఆత్మీయ కలయికకు వీడ్కోలు పలికారు.

## కన్స్యూమర్ ప్రొటెక్షన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నరేంద్రబాబు నియామకం

**జె.పంగులూరు, మే 10, ప్రభాతవార్త**



వినియోగదారుల రక్షణకుడిగా వారి హక్కులను పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తానని కుక్క పల్లి నరేంద్రబాబు అన్నారు. వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా అద్దంకి నియోజకవర్గం ముప్పవరం గ్రామ వాసి కుక్కపల్లి నరేంద్ర బాబుని నియమించినట్లు కౌన్సిల్ జాతీయ చైర్మన్ గంటా స్వామి ఆదివారం తెలిపారు. మండలంలోని ముప్పవరం గ్రామ వాసి కుక్క పల్లి పద్మా ఏడుకొండలు తనయుడు నరేంద్రబాబుకి రాష్ట్ర కార్యాలయం గుంటూరులో నియామక పత్రం అందించిన జాతీయ చైర్మన్ గంటా స్వామికి అభినందనలు తెలియజేశారు.

## రోటరీ క్లబ్‌ఆఫ్ ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ

**జె.పంగులూరు, మే 10, ప్రభాతవార్త**



బలహీన వర్గాల మహిళలకు సాధికారత కల్పించేందుకు, నైపుణ్యాభివృద్ధి ద్వారా వారి జీవనోపాధికి తోడ్పాటునందించేందుకు కుట్టు యంత్రాల అందిస్తున్నది పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. పంగులూరు రోటరీ భవన్‌లో వారి ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు ఆదివారం రోటరీ క్లబ్ అధ్యక్షులు డా.బి.వీరనారాయణ పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ ఈ యంత్రాలను హైదరాబాద్‌లోని బి జి ఆర్ ఆర్మైనింగ్, ఇన్‌ఫ్రా లిమిటెడ్ వారి సిఎస్ఆర్ ఆగ్రాంట్ల క్రింద అందించడం జరిగిందన్నారు. పేద కుటుంబాలకు చెందిన అర్హులైన మహిళలు ఒరుగంటి ఆదిలక్ష్మి, నందరూపు అరుణ, షేక్ షబేరా, రాయని సుజాత, తక్కెలపాటి సుకన్య, ఆముదాలపల్లి బాలకోటమ్మలకు ఆరు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఉదారంగా సి ఎస్ ఆర్ మద్దతు ఇచ్చినందుకు బి జి ఆర్ మైనింగ్ మరియు ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రాయని రామారావు, జిల్లా చైర్మన్ సిహెచ్. వీరరాఘవయ్య, పేర్ని వీరనారాయణ, పోతిన ప్రసాద్, గుర్రం ఆంజనేయులు, రాయని రామ కృష్ణ, ఎస్.కాలేష్ వలి, కారి శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించిన బాచిన చెంచు గరటయ్య

**జె. పంగులూరు, మే 10, ప్రభాతవార్త**




పంగులూరు ఖో ఖో కర్మాగారంలోనే తయారైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖో ఖో పోటీలలో తలపడి విజేతలైన వారు ఈ కర్మాగార లో శిక్షణ పొందిన వారేనని రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. మండలంలోని స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి అండ్ బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎస్ ఆర్ ఆర్ ఖో ఖోఅకాడమీ 252వ ఖో ఖో శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ పంగులూరు అంటే కోకో కర్మాగారం అని 250 క్యాంపులు నిర్వహించడం గొప్ప విశేషమన్నారు. రావు రమేష్ బాబు, బత్తుల వీరనారాయణ, రాయని వెంకట సుబ్బారావు, తలపనేని రామాంజనేయులు, రాయిని రామారావు, క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర స్పాట్ అధికారి స్పోర్ట్స్ అధికారి చైర్మన్ రవి నాయుడు వి. సి.డి.ఎం.డి భరణి అనుమతితో ఏపీ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్, జిల్లా ఖో ఖో అసోసియేషన్, డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని ఖో ఖో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మేకల సీతారామరెడ్డి తెలియజేశారు. ఈ కోచింగ్ క్యాంపు ఎన్.ఐ.ఎస్ శిక్షకులు డిఎల్ రెడ్డి, ఎన్. ఆవులయ్య, ఎన్. అజయ్ సుకుమార్ పాల్గొంటు న్నారని, సీనియర్ క్రీడాకారులు పి శివారెడ్డి శివనాగిరెడ్డి ఆర్ సూర్య నాయుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. కార్యక్రమంలో శివరాజు రాంబాబు, బత్తుల వీరనారాయణ, బాచిన శేషగిరి, రావురు శ్రీనివాసరావు, చిలుకూరు శ్రీధర్, డిసిఆర్ ఎం ప్రిన్సిపాల్ ఇంకొల్లు, ఎన్. సాయి, తెనాలి రామ్ రెడ్డి కర్నూల్, ఒంగోలు రవికుమార్, సింగరాయకొండ వేణుగోపాల్భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహకార రంగ బలోపేతమే 14వ రాష్ట్ర మహాసభల లక్ష్యం

*- ఒంగోలులో రెండవ రోజు ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అసోసియేషన్ మహాసభలు*

*- ఉద్యోగుల ర్యాలీ, రక్తదాన శిబిరాలు, యూనియన్ లక్ష్యాలను నిర్దేశిస్తూ సాగిన కార్యక్రమం*

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీసీసీబీఈఏ) 14వ రాష్ట్ర మహాసభ ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి కోఆపరేటివ్ బ్యాంకుల చైర్మన్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, బ్యాంకు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పాల్గొన్నారు. కోఆపరేటివ్ రంగ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, రైతులకు మెరుగైన సేవలు అందించే విధానాలపై ప్రధానంగా చర్చలు జరిగాయి. అఖిల భారత కోఆపరేటివ్ బ్యాంక్ అసోసియేషన్ ప్రతినిధులు, అఖిల భారత బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కూడా సదస్సుకు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించారు.ప్రకాశం జిల్లా డీసీసీబీ ప్రతినిధి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ 1975లో స్థాపించబడిందని, ప్రస్తుతం 50 ఏళ్ల సేవలను పూర్తి చేసుకుని 51వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 175 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సుమారు రెండు లక్షల మంది గ్రామీణ, పట్టణ రైతులకు బ్యాంక్ సేవలు అందిస్తోందని చెప్పారు. ముఖ్యంగా పంట రుణాలు, వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సహాయం అందించడంలో డీసీసీబీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.3,943 కోట్ల వ్యాపారాన్ని సాధించి గతేడాదితో పోలిస్తే 12.68 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. బ్యాంక్ వద్ద రూ.944 కోట్ల డిపాజిట్లు ఉండగా, రూ.2,950 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే ఏడాదిలో రూ.5,000 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని చేరుకోవడమే తమ ధ్యేయమన్నారు. చైర్మన్ ఎన్. వీరాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని, వారి సంక్షేమం కోసం యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా ఈ సంఘం ఉద్యోగుల ప్రయోజనాలు, పరిశ్రమ అవసరాల మధ్య సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఇటీవల అమలు చేసిన వేతన సవరణపై ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. లక్షలాది మంది రైతులు కోఆపరేటివ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నందున ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేశారు. సదస్సు విజయవంతానికి ప్రకాశం డీసీసీబీ పూర్తి సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీహరిహర క్షేత్రంలో హనుమజ్జయంతి వేడుకలు

**చీమకుర్తి, ప్రభాతవార్త**



ఈ నెల 12 వ తేది మంగళవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు హరిహర క్షేత్రం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మాజీ మంత్రి శ్రీ శిద్దా రాఘవ రావు,శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు ఒక ప్రకటన లో తెలియ చేసారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం క్షేత్రం లో నెలకొని వున్న ప్రసన్న ఆంజనేయు స్వామి వారికి విశేష పూజలు, అభిషేకం, హోమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు తెలిపారు.ఆలయ అర్చకులు, ఉభయ దాతలు,భక్తులు రుత్వికుల ఆద్వర్యంలో మంగళ వారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం,మన్య సోక్త హోమం, శ్రీ ఆంజనేయ స్వామి వారి మూల మంత్ర హోమం, నవ గ్రహహోమం, మహా పూర్ణాహుతి భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,ఆర్యవైశ్య మహిళ భక్తుల నిర్వహణలో 108 కలశాలతో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి గంగా జలం,పంచామృత, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా స్వామి వారికి లక్షనాగ వల్లి దళార్చన వైభవంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవ రావు వెల్లడించారు. తదుపరి మంగళవారం రాత్రి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి శ్రీ హరిహర క్షేత్రం నుండి చీమకుర్తి పుర వీధుల్లో స్వామి వారి నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం వారం జరిగే శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి హనుమజ్జయంతి వేడుకలకు హాజరై స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కరుణా కటాక్షాలు పొందాలని శిద్దా రాఘవ రావు భక్తులకు విజ్ఞప్తి చేసారు.నగరోత్సవంలో పాల్గొను భక్తులు,బాలికలు,అభిషేకం నిమిత్తం కలశ సేవ లో పాల్గొను భక్తులు ఒక రోజు ముందుగా అనగా సోమవారం సాయంత్రంలోపు శ్రీ హరిహర క్షేత్రం లో తమ గోత్ర నామాలు నమోదు చేసుకో వాలని ఆలయ అర్చకులు శ్రీ కృష్ణ స్వామి కోరారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యాసంవత్స రం ప్రారంభమైన తొలి రోజునే పాఠ్యపుస్తకాలు అందించాలన్న లక్ష్యంతో పాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని పాఠ్యపుస్తకాల గోదాము వద్ద మండలాలకు పుస్తకాల సరఫరా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక, ఆర్టీసీ ఏడీఎం సయ్యద్ మెహబూబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాసంవత్సరం మొదటి రోజు నుంచే అన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పాత ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని 56 మండలాల్లో మొత్తం 2.34 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అధికారులు వెల్లడించారు. వీరికి సుమారు 15 లక్షల పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఇప్పటికే 11 లక్షల పుస్తకాలు గోదాముకు చేరుకున్నాయని, తొలి దశలో ఎనిమిది లక్షల పుస్తకాలను మండలాలకు తరలించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన పుస్తకాలను రెండో దశలో సరఫరా చేసి అన్ని పాఠశాలలకు సమయానికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో కిషోర్‌బాబు, పుస్తక విభాగం మేనేజర్ పేరయ్య, జిందాబాషా తదితరులు పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి చేతిలో పాఠ్యపుస్తకం ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.

## 12న జెపిచెరువులో అభయాంజనేయ స్వామి నూతన గుడి ప్రారంభం





**రాచర్ల, మే 10 ప్రభాతవార్త**

మండలంలోని జేపీ చెరువు గ్రామంలో గ్రామానికి చెందిన కళారత్న పత్తి ఓబులయ్య, కుటుంబ సభ్యులు నిర్మించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి నూతన గుడిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించనున్నారు. 12వ తేదీ మంగళవారం హనుమజ్జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉదయం 8:39 గంటలకు ప్రారంభ కార్యక్రమం మొదలవుతుందని ఓబులయ్య తెలిపారు. గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామి భక్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 11, 12 తేదీలు సోమవారం, మంగళ వారాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వివరాలకు 630 1384251, 70138 42063 నంబర్లు సంప్రదించాలని వారు కోరారు.

## దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**గిద్దలూరు, మే 10, ప్రభాతవార్త**

దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వీ కృష్ణమూర్తికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని దాతల సహకారంతో ఆదివారం అందజేశారు. దివ్యహెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లోక్కు శరత్ బాబు మాట్లాడుతూ వి.కృష్ణమూర్తి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని అతనికి చేయూతనందిచాలనే సంకల్పంతో దాతల సహకారంతో తమ ఆర్గనైజేషన్ తరపున అతనికి ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు లోక్కు శరత్‌బాబు ఓ రాజశేఖర్, ఇసుకల ప్రతాప్, పులి కృపాదానం, జార్జి తదితరులు పాల్గొన్నారు.

### సేవా సంకల్ప్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన

## మెగా వైద్య శిబిరంలో 194 మందికి చికిత్సలు



**సంతనూతలపాడు, మే 10, ప్రభాతవార్త**

సంతనూతలపాడులో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మెగా వైద్య శిబిరంలో 194 మందికి చికిత్సలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం ఎన్ఆర్ఐ సంపత్, ఇతర దాతలు సహకారంతో ఈ మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ప్రతి నెల రెండవ ఆదివారం సంతనూతలపాడులో సేవా సంకల్ప్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు గాను ఈ మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. నేటి వరకు వీరు 8 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు ఒక పక్క చికిత్సలు ఉచితంగా అందించి మరొక పక్క నెలకు సరిపడా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు వారిపర్యవేక్షణలో ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు సర్వ నేత్రాలయ కంటి హాస్పిటల్, విజయవాడ స్వరా సూపర్ స్పెషాలిటీ గుండె హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రోగులకు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, గుండె, కంటి పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ పల్లవ్, డాక్టరన పి.మానస, డాక్టర్ జ్వాలా సాయిలు రోగులకు చికిత్సలు అందించారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకట రమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి తదితరులు ఈ మెగా వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు గ్రందె శివశంకరరావు, కొత్తపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో

## అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేక వైసీపీ విమర్శలు

### - రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు వెల్లడి



**సంతనూతలపాడు, మే10, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి-సంక్షేమాలను చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వారి నేతలు, విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు ఆరోపించారు. సంతనూతలపాడు టీడీపీ కార్యాలయంలో ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్వాములు పేర్కొన్నారు. 2019వ సంవత్సరంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో జరిగిన అనేక స్కామ్‌లతో ప్రజలు విసుగెత్తి ఆయన పార్టీని ప్రజలు బంగాళఖాతంలో విసిరికొట్టినను కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని స్వాములు ఆరోపించారు. గత వైసీపీ పాలనలో ఇసుక, మద్యం, స్కాంలతో పాటు తిరుపతి లడ్డు, కల్తీ స్కాములు, పలువురు టీడీపీ నాయకులను హింసించి హత్య చేయించారని స్వాములు వాపోయారు. అంతే కాకుండా అమరావతిని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. మూడు రాజధానులు పేరుతో రాష్ట్రాన్ని అంధకారంలోకి జగన్‌మోహన్‌రెడ్డి నెట్టారని స్వాములు ఆరోపించారు. స్కాములతో నిండిపోయిన వైసీపీ పార్టీ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్లు స్వాములు వెల్లడించారు. అమరావతి, పోలవరం, వెలుగొండ నిర్మాణాలు నేడు వేగవంతంగా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ చేసినను వైసీపీ విమర్శించడం దారుణం అన్నారు. 2029లో వైసీపీ గెలుస్తానని పగటి కలలు కంటున్నారని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోకి ఎన్నో పరిశ్రమలు వస్తున్నట్లు స్వాములు వెల్లడించారు. తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం మెండుగా లభించగలదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంలపై రాబోవు ఎన్నికల్లో కూడా తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రానున్నట్లు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు వెల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**సంతనూతలపాడు, మే 10, ప్రభాతవార్త**

టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో ఆదివారం నాడు జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతవేడుకల్లో నూతన వధూవరులైన వినోద్ కుమార్, నందినిలను సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఆశీర్వదించారు. టంగుటూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన బొల్లినేని వెంకటేశ్వర్లు కుమారుడికి సంతనూతలపాడు మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సంతనూతలపాడు గ్రూపు టెంపుల్స్ ఎండోమెంట్ ఉద్యోగి పోకూరి రవీంద్రబాబు అలియాస్ రవి కుమార్తెకు వలేటివారిపాలెం మండలం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో వివాహం జరిగింది. ఈ సందర్భంగా మర్లపాడులో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేనిహరిబాబు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, సంతనూతలపాడు ఎండోమెంట్ గ్రూపు టెంపుల్స్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ నర్రానారాయణరెడ్డి, నిర్వాహకులు బొల్లినేని వెంకటేశ్వర్లు, పోకూరి రవీంద్రబాబులు టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, బెజవాడ హరిబాబు, సన్నమూరి సుబ్బనాచారి, నలుమోతు శ్రీనివాసరావు, సంతనూతలపాడు చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, పలువురు గ్రామస్తులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా వరసిద్ధి వినాయక స్వామి వార్షికోత్సవ వేడుకలు



**ఒంగోలు కల్చరల్ ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)**

ఒంగోలు రాజా పానగల రోడ్డు 14 డివిజనలో ఎన్ ఎస్ పి హిల్స్ టాప్ కాలనీ లో వెలసియున్న అతి పురాతన మహిమా న్వితమైన వరసిద్ధి వినాయక స్వామి 20వ వార్షికోత్సవం వేద పండితులు లక్ష్మణ్ శర్మ, మురళి శర్మ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యాలతో కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా దంపతులు చేత విఘ్నేశ్వరుడు పూజ, అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణ శర్మ వరసిద్ధి వినాయక స్వామి మూలమూర్తికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సుగంధ పరిమళ ద్రవ్యాలు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించి అనంతరం స్వామిని వివిధ రకాల పుష్పమాలతో శోభాయ మానంగా అలంకరించి పంచ హారతులతో భక్తులకు గణనాథుని దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి చూడ చక్కగా ఏర్పాటుచేసిన హోమగుండం దగ్గర మురళీ శర్మ నిర్వహణలో అర్చకులు రాము నవగ్రహ మండపారాధన, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహాలు హోమ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు సేకరించి అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు వరసిద్ధి వినాయక స్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఘనంగా ఇన్‌చార్జి దద్దాల జన్మదిన వేడుకలు



**సీఎస్‌పురం, మే 10, ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలను బెంగుళూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి పలువురు నాయకులు కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవన విజయానికి కృషి చేసి కనిగిరి కొండ పైన వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణ రెడ్డి, గుడపరెడ్డి, తిరుపతిరెడ్డి(డబల్ రెడ్డి), శివారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, ముత్యాల తిరుమలరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**పొదిలి, మే 10, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టు, కొనకనమిట్ల ,పుట్లూరివారిపల్లె రహదారి కూడలిలోని గరిమెనపెంట, చినమనగుండం, పాతపాడు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గొట్లగట్టు అభయాంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పూజల్లో పాల్గొన్నారు. గణపతి పూజ, ఆకుపూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శన జరిగింది. నాటక ప్రదర్శన దూత క్షేత్రంలో శ్రీవైకుంఠ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఉభయదాతలు పాల్గొని తొలుత హోమాలు నిర్వహించారు. వేద పండితులు అకలంకం వెంకట రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు, పూజలు నిర్వహించారు.

## నాగులుప్పలపాడులో అజయ్‌ఘోష్



**నాగులుప్పలపాడు, మే 10, ప్రభాతవార్త**

ప్రముఖ సినీ యాక్టర్ అజయ్ ఘోష్ నాగులుప్పలపాడు రోడ్లపై తిరగడం చూసిన ప్రజలు ఆయన అభిమానులు సందడి వాతావరణం సృష్టించారు. ఆయన స్వగ్రామం వేటపాలెం కావడంతో ఒంగోలు నుండి వేటపాలెం వెళ్తూ మార్గమధ్యంలోని నాగులుప్పలపాడు గ్రామంలో టీ షాపు వద్ద స్నేహితులతో ముచ్చటించారు. ఆ నోట ఈ నోట గ్రామంలో అజయ్ ఘోష్ నాగులుప్పలపాడు వచ్చారని ప్రచారం జరగడంతో జనం భారీగాఆయనను చూసేందుకు తరలివచ్చారు. వారిని చూసిన అజయ్‌ఘోష్ మాట్లాడుతూ దేవుడు వరమిచ్చి సినిమాలలోకి ప్రవేశించడం జరిగిందని నేను సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించానని కూలి పనులు చేసుకుని జీవనం సాగించిన నేపథ్యం నాకు గుర్తుందన్నారు. నాకు ఉన్న కొద్దిపాటి ఓనర్లతో పిల్లలు చదువులు సాగింపు చేసుకున్న తరుణంలో సినిమా అవకాశాలు రావడం నందమూరి కుటుంబం మెగా కుటుంబం అక్కినేని కుటుంబాలతో సినిమాలో నటించడం ఆనందంగా ఉందన్నారు. రంగస్థలం, పుష్ప, రాజుగారిగది, పాపం ప్రతాప్, ఓజో ఈగల్, మట్కా తదితర సినిమాల్లో మంచి గుర్తింపును ఇచ్చాయని చెప్పారు. తాను చిన్ననాటి స్నేహితులు గ్రామీణ ప్రాంత వాతావరణంలో పెరగడంతో నాకు సింపుల్‌గా ఉండడం ఇష్టం అన్నారు. ఖాళీ దొరికిన సమయంలో స్నేహితులతో బంధువులతో కలిసి గ్రామీణ పల్లెటూర్లో తిరగటం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. రంగులు ప్రపంచంలో ఉన్న పుట్టిన గ్రామాన్ని మర్చిపోలేదని స్వగ్రామం తోటి మనకు భవిష్యత్తు అన్నారు. హడావుడి చేయటం తనకు ఇష్టంఉండదని బౌన్సర్లు కార్లు అద్దాలు వేసుకోవడం నల్ల కళ్ళజోడు అభిమానులు దూరం అవుతారని అందుకే తాను సింపుల్‌గా ఉండటం ఇష్టమని ఇష్టాగోష్టిగా మాట్లాడి వేటపాలెం వెళ్లారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణకు

## మహిళలు దరఖాస్తులు చేసుకోవాలి

**సంతనూతలపాడు, మే 10, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిధిలోని ఎండ్లూరుడొంక వద్ద గల జిల్లా మహిళ ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే.రవితేజ యాదవ్ తెలిపారు. జిల్లాలోని 15 నుండి 45 ఏళ్ల లోపు గల నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 99653005209 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని రవితేజ యాదవ్ కోరారు.

## అంబేద్కర్ పెరియర్ వారసుడు ముఖ్యమంత్రి విజయ్



**నాగులుప్పలపాడు, మే 10, ప్రభాతవార్త**

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పెరియార్ రామస్వామి వారసుడు తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా దళపతి విజయ్ అవ్వటం సంతోషకరమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రామ్ ఫౌండేషన్ అధ్యక్షులు గద్దె త్యాగరాజు అన్నారు. ఆదివారం ఉప్పుగుండూరులో దళపతి విజయ్ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఉప్పుగుండూరులో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ యువజన సంఘం, జెన్ జడ్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి విజయ్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మౌలిక సూత్రాలైన సామాజిక న్యాయం, మహిళా సాధికారిత, లౌకికవాదం అనుగుణంగా ముఖ్యమంత్రి విజయ్ పరిపాలన కొనసాగిస్తారని ఆకాంక్షించారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అందిన నాడే బీఆర్ అంబేద్కర్ పెరియార్ రామస్వామి నాయకర్ కన్న కలలు సాకారం జరుగుతాయి, ఆ కలలు నేడు విజయ్ రూపంలో జరగటం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీజే ఫౌండేషన్ కన్వీనర్లు కొండ్రుదాసు, పక్కెల వజ్రం బాబు, కొలకలూరి విజయ కుమార్, బండారు సురేష్, పాలపర్తి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కోండ్రు ఆశీర్వాదం, టీడీపీ పార్టీ అధ్యక్షులు కనకాల శ్రీనివాసరావు, రిటైర్డ్ పోస్టుమాస్టర్ పాలపర్తి రత్నాకర్, జనసేన నాయకులు పెంట్యాల శ్రీనివాసరావు, వెంకట్, బీసీనాయకులుఉప్పుగుండూరు లక్ష్మీనారాయణ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కాటుకూరి దేవిడ్,సీపీఎం నాయకులు నలతోటి రామా రావు, జెన్ జెడ్ యూత్ కొలకలూరి రాము, రాజేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, మే 10,ప్రభాతవార్త**

మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు,కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట,నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ సానెసురేష్,ఈవో నర్రానారాయణరెడ్డి, ఆర్ఏ కాటూరి ప్రసాదు,సిబ్బంది పర్యవేక్షించారు.

## వరాహ లక్ష్మీ నరసింహస్వామికి వెండి తిరుకావేరి విరాళం



**సింగరాయకొండ, మే 10,ప్రభాతవార్త**

దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి గాంచిన మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి కందుకూరుకు చెందిన అనుమల శెట్టి శ్రీకాంత్, సుధారాణి దంపతులు రెండు లక్షల రూపాయలు విలువైన వెండి తిరుకావేరి (కమండలం చెంబు)ను ఆదివారం విరాళంగా అందజేశారు.దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనువాసులు నాయుడు, ఈఓ పి.కృష్ణవేణి సమక్షంలో దాతలు స్వామివారికి వెండి తిరుకావేరిని సమర్పించారు.అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూజలుతో దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు దాతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఉదయగిరి వెంకటశేషా లక్ష్మీనరసింహాచార్యులు, అర్చకులు ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

### తమ సంగీత సాహిత్యాలతో తెలుగు భాషకు

## ప్రపంచ ఖ్యాతిని తీసుకు వచ్చిన ప్రముఖులు



**ఒంగోలు కల్చరల్ ఏప్రిల్ 10 (ప్రభాతవార్త)**

తమ సంగీత సాహిత్యాలతో తెలుగు భాషకు ప్రపంచ ఖ్యాతిని తీసుకు వచ్చిన ప్రముఖులు ప్రకాశంజిల్లాలో ప్రభావించరని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో కొప్పోలులోని నెక్స్ట జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రకాశంజిల్లా తెలుగువెలుగులు కార్యక్రమాన్ని గురుంచి ఆయన మాట్లాడుతూ డిసెంబర్ లో 4వ ప్రపంచ తెలుగు మహాసభలు బాలల కోసం ఇదే స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 14 సంవత్సరాల లోపు తెలుగు బాలబాలికలు ఈ మహాసభలలో పాల్గొంటారని అన్నారు. బాలబాలికలచే అష్టవధానం, హరికథలు, బుర్రకథలు, తోలుబొమ్మలాట, తప్పెటగుండ్లు, పద్యధారణ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తమన్నారు. కెన్యా దేశాధ్యక్షుడు, మన రాష్ట్రపతిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించామని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషోద్యమం గృహోద్యమంగా రావాలనే ఉద్దేశ్యంతో బాలలకు తెలుగు మహాసభలు నిర్వహించడం భాషా వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘంతో పాటు జిల్లాలోని అన్ని సాహిత్య, కళాసంఘాల సహకారం ఉంటుందని అన్నారు. మహాసభల జాతీయ సంచాలకురాలు కొల్లి రామావతి మాట్లాడుతూ.. ఇప్పటికే పలుజిల్లాలలో సన్నాహక సదస్సులు ఏర్పాటు చేశామని అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం సంచాలకులు, నెక్స్ట జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామచంద్రుని రమేష్ కృష్ణ, ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు మూడమంచు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీలో ఎస్‌కేసీసీ జట్టు విజేత



**సింగరాయకొండ, మే 10, ప్రభాత వార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన గోపి మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ఎస్‌కేసీసీ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అన్వర్ లెవన్స్ జట్టుతో తలపడిన ఎస్‌కేసీసీ జట్టు అన్ని విభాగాల్లో మెరుగైన ఆటతీరుతో ఆకట్టుకుని విజయం సాధించింది.విజేత జట్టుకు రూ.50 వేల నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.30 వేల, రూ.20 వేల బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు యస్దని, నాయకులు సుబ్బారావు, చంటి, నరసింహ, రవి, శేషు, అంకమ్మరావు, గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నేటి నుండి గరిమెనపెంటలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**పొదిలి, మే 10, ప్రభాతవార్త**

మండలంలోని గరిమెనపెంటలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మే 11 నుంచి ప్రీమియర్ లీగ్ సీజన్ - 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు నెహేమియ్య, ఎన్.పోలయ్య కళ్యాణ్‌లు తెలిపారు. ప్రథమ బహుమతి క్రింద కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కాసు వెంకటేశ్వరరెడ్డి రూ.40వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు యేదుబాటి శ్రీనివాసులు, తృతీయ బహుమతి రూ.20వేలు గరిమెన పెంట ఎస్సీ కాలనీ టీడీపీ యూత్ ఫోర్స్ షీల్డులను బోనా వెంకటరెడ్డి విజేతలకు అందజేశారు. ఎంట్రీ ఫీజు రూ.1000లను పోటీలలో పాల్గొనే జట్లు చెల్లించాల్సి ఉంటుందని వివరాలకు 9505350217, 9490176532లను సంప్రదించాలని కోరారు.

## దోర్నాల ఎంపీపీ గుమ్మా పద్మజా యల్లేసు నాయనమ్మ అనారోగ్యంతో మృతి

### - భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి



**పెద్దదోర్నాల, మే 10, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల ఎంపీపీ గుమ్మా పద్మజా యల్లేసు నాయనమ్మ గంగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదివారం దోర్నాల సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, గుమ్మా యల్లేసు యాదవ్, ఒంటేరు వెంకట రమణయ్య, ఒంటేరు నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

CLASSIFIED

**డాక్యుమెంట్స్ పోయినవి**

ప్రకాశం జిల్లా, బల్లికురవ మండలం,నక్కబొక్కలపాడు గ్రామ వాస్తవ్యులు గోరంట్ల వీరనారాయS/0 గోరంట్ల కోటయ్య. పుట్టా వారి పాలెం గ్రామానికి చెందిన పఠాన్ రంజాన్ బి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన డి నెంబర్ 641 నందు 363.02 గజముల స్థలము కొనుగోలు తాలూకు, ఒరిజినల్ డాక్యుమెంట్స్1-5-2026న మోటార్‌సైకిల్‌పై సంతమాగులూరులో ప్రయాణించే సమయంలో పోయినవి. దొరికిన వారు 77995212 67 సెల్ నెంబర్ కు తెలియజేయగలరు.

7:7.qxd 5/10/2026 1:12 AM Page 1



## ఘనంగా శ్రీ సీతా సమేత పట్టాభి రామస్వామి 20 వ వార్షికోత్సవం



**రాచర్ల, మే 10, ప్రభాతవార్త**

శ్రీ సీతా సమేత పట్టాభిరామ స్వామి వార్ల 20వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్రీ పోలేరమ్మ వారిని ఊరేగించి పొంగళ్ళ నివేదన జరిపించారు. గత శుక్రవారం ప్రారంభమైన వార్షికోత్సవ కార్యక్రమాలు ఆదివారం అమ్మవారి పొంగళ్ళ నివేదనతో ముగిశాయి. భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేశారు. వార్షికోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.20వేలను టిడిపి సీనియర్ నాయకులు ముత్తుముల రాజశేఖర్ రెడ్డి, రెండవ బహుమతి రూ.15వేలను గ్రామ టిడిపి యువ నాయకుడు ముత్తుముల రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాల్వపల్లి యూత్ అందజేశారు.

## పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో బలోపేతం అవుతున్న బీజేపీ



**మార్కాపురం, మే 10,ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ . ఏలూరి రామచంద్ర రెడ్డి అన్నారు. వైసీపీ నాయకుడు చొప్పా వెంకటరెడ్డి సహ పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పీవీఎన్ మాధవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని, ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలు మోదీ నాయకత్వానికి నిదర్శనమని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో యువత, తటస్థ ప్రజలు పెద్ద సంఖ్యలో బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడుతుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# మార్కాపురం వార్త



## వేసవి దృష్ట్యా మీ కోసం కార్యక్రమం ఉదయం వేళల్లో నిర్వహణ

- ప్రజలు 8 నుంచి 11 గంటల మధ్య అర్జీలు సమర్పించాలి

**మార్కాపురం, మే 10, ప్రభాతవార్త**

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు నమోదవుతున్న నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)" కార్యక్రమాన్ని ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంత గ్రామాలు, పట్టణాల నుంచి వచ్చే ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య అందజేయవచ్చని పేర్కొన్నారు. మార్చిన సమయాన్ని ఫిర్యాదుదారులు గమనించాలని, అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్యక్రమం ముగిసిన వెంటనే తమ గృహాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా, మార్కాపురం కలెక్టరేట్‌లో కూడా ఈ నెల 11వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా అర్జీల రూపంలో రాసుకొని సంబంధిత అధికారులకు అందజేయాలని ఆమె సూచించారు. అలాగే 1100 నంబర్‌కు కాల్ చేసి అర్జీలను నమోదు చేసుకోవడంతో పాటు, వాటి స్థితిని కూడా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న దారపనేని



**పామూరు, మే 10, ప్రభాతవార్త**

తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో ఆదివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరునాళ్ల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దారపనేని చిన్న చెన్నయ్య, దారపనేని రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ








**మార్కాపురం, మే 10, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లో ఉన్న శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో వెలసిన శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం మైలటూరి రవిశంకర శర్మ, రంగనాథ శర్మ బ్రహ్మత్వంలో వేద పండితులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు యంత్ర ప్రతిష్ఠ, 11.30 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, జ్వాలా దర్శనం, మహాకుంభ కుష్మాండ బలి, పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ధ్వజస్తంభ దాతలుగా మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ కుమారులు సురేష్ బాబు, ఆయన ధర్మపత్నీ ఉమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం కార్యదర్శి గోపాలుని హరిహరరావు, కోశాధికారి పీవీఎల్ఎన్‌వీ నాగరాజు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, దేవిశెట్టి శేఖర్, హనుమాన్ శోభాయాత్ర అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాస్, కార్యదర్శులు గుంటక సుబ్బారెడ్డి, ఇమ్మడిశెట్టి వీరరావు, ఆదిశంకరాచార్య బ్రాహ్మణ సంఘ కార్యదర్శి సోమయాజుల శాస్త్రి, కమలాపురి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుమారు వెయ్యిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. మందిర కమిటీ సభ్యులు చల్లా పవన్, గోపాలుని కృష్ణమోహన్, కొప్పరపు రమేష్, సూరే నాగేశ్వరరావు, విజయ్, మధు, సాయిబాబా, వేముల పిచ్చిరావు, గోపిశెట్టి కొండయ్య, రామారావు, రంగాప్రసాద్ తదితరులు సేవలందించారు. మహిళా సంఘ సభ్యులు బొంతల భారతి, వరలక్ష్మి, గౌరీ, మల్లీశ్వరి, యువజన సంఘ సభ్యులు సాయి, కాజ్జాయం సుబ్రహ్మణ్యం, బాలాజీ, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు కార్యక్రమాలను సమన్వయం చేశారు.

## పల్లె పండుగలో నిర్మించిన ఉపాధి హామీ నీటి తొట్లు వృధా

- వాటిని నీటితో నింపాలని పశు పోషక దారుల వేడుకోలు





**యర్రగొండపాలెం, మే 10, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలం పరిధిలో పశువుల దాహార్తి పేరుతో ఉపాధి హామీ నిధులతో నీటి తొట్టెలకు ఇష్టం వచ్చిన తీరుగా ఖర్చు పెట్టారు. నోరు లేని మూగజీవాల పేరుతో నీటి తొట్లు అంటూ తెరమీదకు తెచ్చి నాసిరకంగా కట్టడంతో వాటి ఉనికే లేకుండగా చాలా చోట్ల అవి విధిలమై పోయాయి. అయితే వీటి పేరుతో లక్షల నిధులు నిష్ప్రయోజనంగా మారాయి. క్రింది స్థాయి ఉద్యోగుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం మాట పడాల్సి వస్తుందని, ప్రభుత్వం చేపట్టిన ఉన్న లక్ష్యాన్ని ఇలా నిర్లక్ష్యం చేయడం సబబు కాదని పశువుల యాజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలంలో పలు చోట్ల మండు వేసవి కాలంలో పశువులకు నీటి కొరత తీర్చడం కోసం తొట్ల ఏర్పాటు జరిగింది. అయితే తొట్లలో నీరు లేక పశువులు విలవిల్లాడిపోతున్నాయి. పల్లె పండుగ 2025-26 కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో పశువులకు నీటి తొట్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. మండలంలోని 18 పంచాయతీలలో 116 నీటి తొట్లను ఏర్పాటు చేశారు. వాటిలో కొన్నింటిని చాలా ఘనంగా కూడా ప్రారంభించారు. ఆ తర్వాత కొన్ని నెలలకు వాటిని పట్టించుకోవడం వదిలేశారు. అసలు తొట్ల నిర్మాణం జరిగిందా లేదా అనేది కూడా ఆలోచించాల్సిన విషయమే. మరికొన్ని చోట్ల పశువుల తొట్లలో నీరు లేక వెలవెలబోతున్నాయి. యర్రగొండపాలెం పట్టణంలోని పున్నారెడ్డి మిల్లు దగ్గర, పంది వానిపల్లె అంకాలమ్మ గుడి ఎదురుగా పశువుల నీటి తొట్టి నిర్మించారు. గత కొన్ని నెలలుగా దీనిని పట్టించుకున్న నాథుడే లేడు. ఏప్రిల్ నెలలో విపరీతమైన పగటి ఉష్ణోగ్రతలు రావడం, ఉష్ణోగ్రతలు 42 వరకు వెళ్లడం తెలిసిన విషయమే. అయినా ఈ తొట్లలో నీటి చుక్క లేదు. మరో వైపు మండలంలో తొట్ల నిర్మాణం జరిగిందా లేదా అనేది కూడా ప్రధానంగా వినిపిస్తున్న మాట. ఒక్కొక్క పశువుల నీటి తొట్టి నిర్మాణం దాదాపు 33 వేల రూపాయల వరకు ఖర్చు చేశారు. నేడు అవి కొన్ని చోట్ల నిర్మాణమే జరగలేదు. కొన్ని చోట్ల నిర్మాణం జరిగిన వృధాగా పడి ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిబ్బంది మే నెల ఎండలు తీవ్రంగా కొనసాగే పరిస్థితులు ఉన్నందున వాటి నిర్మాణం జరిగి ఉంటే అన్నింటిని నీటితో నింపాలని పశువుల దాహార్తిని తీర్చాలని పశువుల యజమానులు, పశు పెంపకం దారులు కోరుతున్నారు. వివరణ కోసం ఉపాధి హామీ సిబ్బంది, అధికారుల కోసం ప్రయత్నించిన అందుబాటులో లేని పరిస్థితి. చరవాణి ద్వారా ఏపీడీ, ఏపీఓలను సంప్రదింపుల కోసం ప్రయత్నిస్తే చరవాణి అందుకోని దుస్థితి.

## శంకర ఆసుపత్రి సహకారంతో భారీ ఉచిత కంటి వైద్య శిబిరం










**మార్కాపురం, మే 10, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, పెదకాకాని - గుంటూరు మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైతే పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారిని ప్రత్యేక బస్సుల ద్వారా ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం తిరిగి సురక్షితంగా మార్కాపురానికి తీసుకువస్తామని చెప్పారు. శిబిరాన్ని ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించి అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెగా కంటి వైద్య శిబిరంలో మొత్తం 301 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వారిలో 145 మందికి త్వరలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నారు. అదేవిధంగా వారికి ఉచిత కళ్లజోళ్లు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, శంకర ఆసుపత్రి వైద్య సిబ్బంది, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీహెచ్‌సీకి ఆదివారం సెలవు

- ప్రభుత్వ ఆసుపత్రా.. ప్రైవేటు దుకాణమా..? ప్రజలు మండిపాటు




**వేటపాలెం, మే 10, ప్రభాతవార్త**

వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ఆవరణలోని పీహెచ్‌సీ ఆసుపత్రికి తాళాలు వేసి ఉండటం సాథనిక ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రభుత్వ ప్రజారోగ్య కేంద్రం అయిన పీహెచ్‌సీ మూసివేసి ఉండడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రా..? లేక ప్రైవేటు ఆసుపత్రా..? అంటూ రోగులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రిఉదయం 11.30గంటల తర్వాత కూడా తాళం వేసి ఉండడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. పీహెచ్‌సీలో ఇది మొదటి సారి కాదని, గతంలో కూడా ఇదే విధంగా ఆసుపత్రికి తాళాలు వేసిన ఘటనలు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు స్పందించి విచారణ కూడా చేపట్టినట్లు సమాచారం. అయినప్పటికి మళ్లీ అదే పరిస్థితి పునరావృతం కావడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం




**యర్రగొండపాలెం, మే 10, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 11న మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బండారు శ్రీనివాసరావు సమావేశ నోటీసులు ద్వారా తెలిపారు. మండల పరిధి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే జరుగుతున్న జరగబోవు అభివృద్ధిపై పూర్తి వివరాలతో ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. ఇప్పటికే అందరికి మండల సర్వసభ్య సమావేశంనోటీసులను జారీ చేశారు. ఆ నోటీసులలో 18 శాఖలపై జరుప తలపెట్టిన సమీక్ష అంశాలను జోడించారు. అదే విధంగా విలేకర్లతో కలిపి 23 శాఖల అధికారులకు,ప్రజా ప్రతినిధులకు సర్వసభ్య నోటీసు నకలనుఅందజేశారని చెబుతున్నారు. అయితే మండలంలోని 18 మంది పంచాయతీ సర్పంచ్‌లతో ప్రతి సర్వసభ్య సమావేశంలో కళకళలాడిన సర్పంచ్‌లు, వారి పదవీ కాలం ముగిసిపోవడంతో ఈ సమావేశ భవనం నిండుతనం కోల్పోయినట్లు ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, అధికారులు పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది.

## సింగరకొండలో ఘనంగా శేషవాహన సేవ









**అద్దంకి , మే 10, ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పరిధిలో హనుమత్ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శేష వాహన సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని మాడ వీధులలో శేషవాహనంపై వుంచి, ఉరేగింపు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ మాజీ చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ దంపతులు పాల్గొనగా ఎసి తిమ్మానాయుడు, పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, సభ్యులు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

## తమిళనాడు ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం

- దోర్నాల మండలం నల్లగుంట్ల దళితవాడలో సంబరాలు



**పెద్దదోర్నాల, మే 10, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం నల్లగుంట్ల దళితవాడలో తమిళ నటుడు జోసఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దళిత యువకులు, అభిమానులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రధాన వీధుల్లో విజయ్ చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. సామాన్య ప్రజల ఆశయాలకు ప్రతీకగా విజయ్ ఎదిగారని యువతకు ఆయన స్ఫూర్తి అని అభిమానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ రాజకీయాల్లో యువ నాయకత్వానికి విజయ్ నూతన దిశా నిర్దేశం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా స్థానికులు కూడా ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో తప్పెట్లసీమోను, మోషే, పందిటి చిన్న వెంకటయ్య, యోగయ్య, పూర్ణకంటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

8:8.qxd 5/10/2026 1:02 AM Page 1



# జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం ఏకగ్రీవ ఎన్నికలు



**కనిగిరి, మే 10, ప్రభాతవార్త**
కనిగిరి డివిజన్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం కనిగిరి ఏఎంసీ కార్యాలయంలో ఐక్యతా వాతావరణంలో జరిగాయి. డివిజన్ పరిధిలోని ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని పరస్పర అవగాహనతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ప్రత్యేకతగా నిలిచింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ముత్తుముల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నున్నా కృష్ణ, కోశాధికారిగా షేక్ మీరా మొహిద్దిన్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా మాకినేని నరసింహారావు(టీవీ5), గౌరవ సలహాదారునిగా షేక్ మస్తాన్ భాష(99 టీవీ)లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నజీర్ భాష(విశాలాంధ్ర), చెరుకూరి నరసింహారావు (ఆంధ్రప్రభ), దుర్గా శ్రీనివాసరావు(వార్త) బాధ్యతలు చేపట్టారు. సహాయ కార్యదర్శులుగా నరాల మురళి, ఈర్ల విజయ రామరాజు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా షేక్ మస్తాన్ షరీఫ్(ఎన్‌టీవీ)ను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా షేక్ ఖాదర్‌భాషా(ప్రైమ్9), షేక్ మునీర్ భాష(రాజ్ న్యూస్), షేక్ షాకీర్ భాష(భారత్ టీవీ), పులి రాంబాబు(వైకేటీ న్యూస్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కనిగిరి డివిజన్‌లో మీడియా ప్రతినిధుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్‌కు సన్మానం

## - వాకర్ల మిత్రుల ఘన వీడ్కోలు



**పొదిలి, మే 10, ప్రభాతవార్త**
పొదిలి జూనియర్ కళాశాల ఆవరణలో నవ్వులు పువ్వులు వాకర్స్ సంఘం అధ్యక్షులు షేక్ మదార్ వలి ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న పొదిలి కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్‌కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. హుస్సేన్ కెనరా బ్యాంకులో ఉద్యోగం చేస్తూ బ్యాంకు ఖాతాదారులకు సరైన సహకారం అందిస్తూ, వాకర్స్ సంఘంలో చేరి మిత్రులకు సలహాలు ఇస్తూ, వారి కోరికపై మానవతా సంస్థలో సభ్యులుగా చేరి పేదలకు తోడ్పడ్డారని అధ్యక్షులు షేక్ మదార్ వలి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్ల సంఘం మిత్రులు భాషా మొహిద్దిన్, మదార్ వలి గోవిందయ్య, బుట్టో జిలాని, మీరావలి, ఇడ్లీ జిలాని, తోట నారాయణ, సుబ్రహ్మణ్యం, మస్తాన్ భాష, ఖాదర్ భాషా, గౌస్, అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత హుస్సేన్ మాట్లాడుతూ నేను ఇక్కడ గడిపిన మూడు సంవత్సరాలు ఎంతో ఆనందంగా ఉందని, ఈ వాకర్స్ మిత్రులందరూ నన్ను వారి తోబుట్టులాగా చూసుకున్నారని, వీరందరిని నేను జీవితాంతం గుర్తుంచుకుంటానని అభినందనలు తెలిపారు.

# పార్టీ ఆఫీసు నందు పాలేటి ప్రేమ పుట్టిన రోజు నిర్వహించిన గంగసాని



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
పాలేటి ప్రేమ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ ఆఫీసు నందు కేక్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు గంగసానిహుస్సేన్‌రెడ్డి ,పామూరు మండలం ఎంపీపీ(రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్)గంగసాని లక్ష్మీ, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, స్టేట్ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్‌రెడ్డి, పామూరు మండలం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఇర్రి కృష్ణారెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ భాషా(బుజ్జిబాయి), కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, కందుల శివరామిరెడ్డి, చింతలపూడి మల్లిఖార్జున మితికల బాలకృష్ణ, ఏలిక అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పంతగాని మహేష్



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
పామూరు మండలం బోడవాడ పంచాయతీ అక్కంపేట గ్రామానికి పంతగాని మహేష్ గద్దె మల్లేశ్వరరావు,యెక్కులూరి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వాడికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి,జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, స్టేట్ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్‌రెడ్డి, పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఇర్రి కృష్ణారెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ భాషా, కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, షేక్ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగసాని ఆధ్వర్యంలో ఇన్‌చార్జి దద్దాల జన్మదిన వేడుకలు



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
కనిగిరి ప్రజల సేవలో నిరంతరం శ్రమిస్తూ తిరిగే నాయకుడు కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో పామూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నందు ఏర్పాటు చేసిన వేడుకలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, స్టేట్ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్‌రెడ్డి, పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఇర్రి కృష్ణారెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ చాంద్ భాషా, కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, షేక్ గయాజ్, జొన్నలగడ్డ గోవిందయ్య, కందుల శివరామిరెడ్డి, చింతలపూడి మల్లిఖార్జున, మితికల బాలకృష్ణ, ఏలిక అచ్చయ్య, ఓరుగంటి పద్మ, మలేం అంజిరెడ్డి, యాలగపూడి వెంకటరావు, తుమ్మ రవి, పోతల రమేష్, సైకం సుబ్బారెడ్డి, నాగి రసూల్, గురుస్వామి, రాచకొండ మధు, దూపాటి జగన్, పాలేటి ప్రేమ్, చల్ల నారాయణ, సిదాన గిరిబాబు, సూరిపోగు నారాయణ, కోడూరి రామ సుబ్బారెడ్డి, పిరికిటి వెంకట నారాయణ, కర్ర కృపాదానం, జొన్నలగడ్డ ప్రహల్లాద, కూకట్లపల్లి మాధవ, గంగిరెడ్డి వెంకటరెడ్డి, యాట వీరాస్వామి, కాకర్ల చక్రవర్తి, గండి రఫీ, నీలం వెంకట రమణయ్య, బొయ్యల మాధవ, కరణం వెంకటరానవు, ఆవులూరి నారాయణం, గుడిమెట్ల వేణుగోపాల్, బుర్రెడ్డి శ్రీనివాసులు, దొడ్డ యలమంద, దొడ్డ గోపాల్, ఎగుటూరి రాములు, ఎకులూరు శివరామిరెడ్డి, బాల కేశవులు, మత్తురి కిశోర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు. హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తీసుకొనిపోతూ 2029లో కనిగిరి కొండ మీద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి నిరంతరం కృషి చేస్తున్న మన నాయకుడు దద్దాల నారాయణ యాదవ్ రాబోయే ఎమ్మెల్యే మనమందరం చూడాలి అని, మరి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

# వెల్లల చెరువు గ్రామంలో వెల్లువిరిసిన భక్తి పారవశ్యం

## - ప్రత్యేక పూజలు పాల్గొన్న ఆలయ ధర్మకర్త ఆలూరి దంపతులు



**సంతమాగులూరు, మే 10, ప్రభాతవార్త**
మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో వెలసిన శ్రీ గంగాభవాని సమేత మల్లికార్జునస్వామి దేవాలయం 8వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో కళకళలాడగా, ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి విశేష అలంకరణ చేశారు. అనంతరం శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైదిక పండితులు మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దివ్య దంపతుల ఆశీస్సులు పొందారు.ఆలయ ధర్మకర్త, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కమిటీ ఉపాధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు దంపతులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులుగా నిలుస్తాయన్నారు. ఇటువంటి ఉత్సవాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా సనాతన సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు భక్తి గీతాలు ఆలపించగా, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ముప్పారపు వారి వివాహ వేడుకల్లో గంగసాని

**పామూరు, మే 10, ప్రభాతవార్త**
పామూరు మోపాడు గ్రామం వాస్తవ్యులు ముప్పారపు చిన్న కొండయ్య- ఎస్తేరమ్మ కుమారుడు ముప్పారపు వేల కోటేష్- పావని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన పామూరు మండలం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, సూరేపోగు మాల్యాద్రి, ఉడుముల మధుసూదన్‌రెడ్డి, గుడిమెట్ల వేణు, రాచకొండ మహేంద్ర, వెలగపూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
# పండ్ల మొక్కలు పంపిణీ

**మార్టూరు, మే 10, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు 50 ఫ్రూట్స్ మొక్కలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు,రోటరీ ఫ్యామిలీ ఈవెంట్స్ డైరక్టర్ పెంట్యాల లక్ష్మీనారాయణ, ఇతరులు పాల్గొన్నారు.



# సేవతో సాగిన సంబరం.. దద్దాల బర్త్‌డేకు జనసంద్రం

## - దివ్యాంగులకు ట్రైసైకిళ్లు.. యువతకు హెల్మెట్లు పంపిణీ

## - కోలాటాలు, డీజేలతో భారీ ర్యాలీ - అన్నదానంతో సేవా సందేశం





**కనిగిరి, మే 10, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం కనిగిరిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలు, భారీ ర్యాలీలు, అభిమానుల సందడితో పట్టణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. పార్టీ కార్యాలయం వద్ద ఉదయం నుంచే కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కస్తూరిరెడ్డి పైపుల ఫ్యాక్టరీ వద్ద నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కోలాటాలు, డీజేలు, పూల జల్లులు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ మార్గమంతా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేసి దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో కనిగిరి ప్రధాన వీధులు జనసంద్రమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత రెండేళ్లుగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ముందుండటంతో పాటు కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో ఆయనకు విశేష ఆదరణ ఉందని, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని అన్నారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా 10 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. అలాగే 200 మంది సోషల్ మీడియా కార్యకర్తలు, యువతకు బైక్ హెల్మెట్లు అందజేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన



కార్యక్రమం నిర్వహించి వందలాది మందికి భోజనాలు వడ్డించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి దద్దాల నారాయణ యాదవ్ ఆనందం పంచుకున్నారు. పామూరు మండల నాయకులు దుశ్శాలువాలు, గజామాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు దద్దాల నారాయణ యాదవ్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ తనపై అభిమానంతో పెద్ద సంఖ్యలో హాజరై ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ చేయడానికి కట్టుబడి ఉంటానన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మేకల శ్రీనివాసులుయాదవ్, గంగసాని హుస్సేన్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు ప్రతీక యెనుబరి పురుషోత్తం

## - 37వ వర్ధంతి సభలో కమ్యూనిస్టు నేతల ఘన నివాళి



**కనిగిరి, మే 10, ప్రభాతవార్త**
అజీస్‌పురంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు యెనుబరి పురుషోత్తం 37వ వర్ధంతి సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పురుషోత్తం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా కార్యవర్గ సభ్యుడు వై.రవీంద్రబాబు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పేద ప్రజల కోసం జీవితాంతం నిస్వార్థంగా సేవలందించిన నాయకుడు పురుషోత్తం అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు, కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తూ పేద, బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో ఉస్తేల వెలుగొండయ్య, జడ బాలకోటయ్య, ఎనుబరి ప్రభాకర్, గొర్రెముచ్చు తిరుపాలు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సీహెచ్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబోతుల లక్ష్మీ ప్రణవిని అభినందించిన బూచేపల్లి



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
పామూరులోని సీతారాంతోటకు చెందిన నిరుపేద విద్యార్థిని నల్లబోతుల లక్ష్మీప్రణవిని దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000/992 మార్కులు సాధించి రాష్ట్ర వ్యాప్తంగా రెండో ర్యాంకు జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించి మారుమూల ప్రాంతమైన పామూరుకు ప్రసిద్ధి తీసుకువచ్చారు. పామూరు అక్షర జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు లక్ష్మీప్రణవి ప్రతిభను గుర్తించి వసతితో పాటు విద్యను అందించారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు పామూరు మండలం వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు ఇర్రి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ యాటా రాఘవేంద్ర, వైసీపీ నాయకులు తుపాకుల ఆంజనేయులు తదితరుల సమక్షంలో లక్ష్మీప్రణవిని అభినందించడమే కాక ఉన్నత విద్యకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పార్టీలో పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు తాము ఎల్లవేళలా ముందుంటామని డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# కొత్త ఇంటిలోకి వెన్న జగన్ కుటుంబం

## - సందడిగా గృహప్రవేశ వేడుక



**కనిగిరి, మే 10, ప్రభాతవార్త**
కనిగిరి మండలం కొత్తూరు గ్రామంలో వెన్న జగన్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ జరిగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై వెన్న జగన్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, అచ్చాల రవి, ఇంద్రభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొని నూతన గృహంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై గృహప్రవేశ వేడుకను సందడిగా మార్చారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
పామూరు మండలం తిరగలదిన్నె గ్రామంలో శనివారం రాత్రి బొట్ల కోటయ్య కుమారుడు సాకేష్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు.

# ఘనంగా యామర్తి వారి వివాహా వేడుకలు



**అద్దంకి , మే 10, ప్రభాతవార్త**
వైసిపి సాంస్కృతిక విభాగ నాయకులు యామర్తి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని లక్ష్మీ కుమారుడు మణిబాబు వివాహం చిన్ని నవ్య శిరీషాతో ఆదివారం రాత్రి సింగరకొండలో ఘనంగా జరిగింది. వేమారెడ్డి సేవా సమితి అన్నదాన సత్ర కళ్యాణ మండపంలో రాత్రి 7.10గంటలకు జరిగిన వివాహంలో వైసిపి సీనియర్ నాయకులు వైవి భద్రారెడ్డి పాల్గొన్ని నూతన దంపతులను అశ్వీరదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట అద్దంకి పట్టణ, జిల్లా పార్టీలోని వివిధ భాగాల నేతలు కాకాని రాధకృష్ణమూర్తి, ఈదా శ్రీనివాసరెడ్డి, మురహరి యాదవ్, మోటుపల్లి శివరామ క్రిష్ణప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, మస్తాన్ పలువురు నాయకులు పాల్గొన్ని నూతన దంపతులను అశ్వీరదించారు.

# మాతృదినోత్సవ సందర్భంగా తల్లులకు సత్కారం



**అద్దంకి , మే 10, ప్రభాతవార్త**
శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపం గోపాలరావు వీధి,మాతృ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదిమంది మాతృమూర్తులకు సన్మానము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అహ్మద్ ఎక్స్పోర్ట్ సంస్థ అధినేత హాజీ సయ్యద్ మోలాలి సౌజన్యంతో జరిగింది. ఈ కార్యక్రమంలో పదిమంది మహిళలను సన్మానించి నూతన వస్త్రములు బహూకరించారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పృథ్వి పై తల్లిని మించిన దైవము లేదని, తల్లి ప్రేమ మించిన ప్రేమ లేదని, అటువంటి మాతృమూర్తిని పదిమంది బిడ్డలు నైనా సమానంగా చూసే తల్లిని ఈరోజు వంతులు వేసుకుని చూడటం లేదా ఆశ్రమంలో చేర్పించడం సరియైనది కాదని, ఇకనైనా సమాజంలో మార్పు రావాలని, తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు, మహమ్మద్ రఫీ, అంజాద్ భాష ,పువ్వాడ రామకోటేశ్వరరావు ,లక్ష్మీరెడ్డి, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి,గాడేపల్లి జ్యోతిష్మతి, సెక్రటరీ అళహరి ప్రసాద్ ,ట్రెజర్ శ్రీనివాసరావు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, పవన్ ,కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# విశ్వబ్రహ్మణ విద్యార్థులకు ప్రోత్సహకాలు

**అద్దంకి , మే 10, ప్రభాతవార్త**
పదవ తరగతిలో ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించినఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు అభినందన, ప్రోత్సాహ బహుమతులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు,అభినందన. ప్రోత్సాహకు బహుమతులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 540 మార్కులు ఇంటర్లో900 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు మార్కు లిస్టులను ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నపల్లి శ్రీనివాసాచారి, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ అద్దంకి వెంకట అజయ్ కుమార్ 9949944812 నెంబర్ కు, ఈ నెల 15వ తేదీలోపు మార్క్ లిస్ట్ పంపవలేనని అని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుచెన్నుపల్లి శ్రీనివసాచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.

# తిరునాళ్ల వేడుకలో పాల్గొన్న ఎంపీటీసీ ఆకుపాటి



**పామూరు, మే 10, ప్రభాతవార్త**
హెచ్ఎంపాడు మండలంలోని నందనవనం గ్రామం నందు శ్రీశ్రీశ్రీ అద్దంకి నాంచారమ్మ నాగ పరివార సమేత పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా దేవస్థానం నందిలి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, గాడి మహేంద్రని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థాన సభ్యులు.ఈ కార్యక్రమం లో నందనవనం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, కావేటి సత్యం, టీడీపీ నాయకులు మారవతు రామయ్య, కంట కోటయ్య, పెంచికల కృష్ణమూర్తి, ఆశ శ్రీను, బీజేపీ నాయకులు మన్నేపల్లి మాల్యాద్రి పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## 2002 సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

రుణ ఖాతా నిరర్థక ఆస్తి NPAగా మారినందున, "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002"లోని సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసును జారీ చేశారు. ఆ నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తాన్ని వసూలు చేయడం జరుగుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.
రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. పేరు | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేది మరియు మొత్తం |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 23660000867327, తుల్లూరి నాగేశ్వరరావు (రుణగ్రహీత), తుల్లూరి లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 4-ఫిబ్రవరి-26 రూ.1,84,666/ ఒక లక్ష ఎనభై-నాలుగు వేల ఆరు వందల అరవై-ఆరు రూపాయలు మాత్రమే తేది 3-ఫిబ్రవరి-26 నాటికి |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
కృష్ణా జిల్లా, చందర్లపాడు మండలం, తోటరావులపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని తోటరావులపాడు గ్రామంలో, తోటరావులపాడు గ్రామ సచివాలయ ఉప-రిజిస్ట్రీ పరిధిలో గల; సర్వే నం. 186-1లో, ఇంటి నం. 4-159 కలిగిన, 96.7971 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలంలో ఉన్న స్థిరాస్తి (భవనం మరియు స్థలం). దీనికి గల సరిహద్దులు:

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. పేరు | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేది మరియు మొత్తం |
|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000206881, యొగురు బొరబాబు (రుణగ్రహీత), కర్ర వసంత కుమారి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ.5,80,991/- ఐదు లక్షల ఎనభై వేల తొమ్మిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, జలదంకి మండలం - బ్రాహ్మణక్రాక గ్రామ పంచాయతీ పరిధి, నెల్లూరు పట్టణ అభివృద్ధి సంస్థ (NUDA) పరిధి, బ్రాహ్మణక్రాక మజరా హనుమకొండపాలెం గ్రామం, సర్వే నం. 1930-1, అసైన్మెంట్ నం. 574. నలువైపులా సరిహద్దులు కలిగినది. ఇందులో 19 అంకణాల (లేదా 152 చదరపు గజాల) స్థలం ఉంది; ఆ స్థలంలో 374 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు (బాత్‌రూమ్‌తో సహా), ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి ఉన్నాయి.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు/రుణ ఖాతా నం. పేరు | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు యొక్క తేది మరియు మొత్తం |
|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001733161, రాగోలు సన్యాసిరావు (రుణగ్రహీత), రాగోలు భారతి (సహ-రుణగ్రహీత) | 12-ఫిబ్రవరి-26 రూ.6,13,724/- ఆరు లక్షల పదమూడు వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే 11-ఫిబ్రవరి-26 నాటికి |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి సంఖ్య 4961/2024 గల స్థిరాస్తి; పార్వతీపురం మన్యం (పూర్వ విజయనగరం జిల్లా), జగన్నాథపురం గ్రామం, SRO పార్వతీపురం, పార్వతీపురం పట్టణం, జగన్నాథపురం మున్సిపల్ పరిధి, పార్వతీపురం పట్టణం, సర్వే నం. 348-9 B. ఇందులో 112.94 చదరపు గజాల స్థలం ఉంది; దానిపై 540 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC స్లాబ్ ఇల్లు నిర్మించబడి ఉంది. పార్వతీపురం SRO పరిధిలోని ఈ ఆస్తిని, ఇకపై 'సదరు ఆస్తి'గా వ్యవహరించబడుతుంది. ఈ ఆస్తికి గల సరిహద్దులు: 112.94 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిపై ఉన్న 540 చదరపు అడుగుల RCC స్లాబ్ ఇల్లు...

తేదీ : 08.05.2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## లెక్క సరిపోయిందా?

**ఉర్విల్ పటేల్..** ఈ అన్‌క్యాప్డ్ ప్లేయర్ చెన్నైలో విధ్వంసం సృష్టించాడు. సంజూ శాంమ్సన్ అవుటైనపుడు క్రీజ్‌లోకి వచ్చిన ఉర్విల్... సంజూ ప్లేస్‌ను సక్సెస్‌ఫుల్‌గా భర్తీ చేశాడు. ఎదురుగా బౌలింగ్ ఎండ్‌లో అవేష్ ఖాన్. వస్తూనే మొదటి బంతికి సిక్స్. అవేష్ తేరుకునే లోపే ధనాధన్ మరో రెండు సిక్స్‌లు. ఎదుర్కొన్న తొలి మూడు బంతుల్లోనే సిక్స్‌ల హోరు. దీంతో అవేష్ 25 పరుగులిచ్చుకున్నాడు. ఆ తర్వాత కూడా అవేష్ సిక్స్‌లతో ఎంఎ చిదంబరం స్టేడియం హోరెత్తింది. దిగ్వేష్ రాఠీ ఓవర్లోనూ బ్యాక్ టు బ్యాక్ సిక్స్‌లు, ఆ తర్వాత ఫోర్, మరో సిక్స్... ఇలా బెదం గొడుతూ మరో 25 రన్స్ పిండుకున్నాడు. షమీ బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఉర్విల్.. ఐపీఎల్ చరిత్రలో రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదుచేశాడు.

కేవలం 13 బంతుల్లోనే ఓ ఫోర్, ఏడు సిక్స్‌లతో అర్ధ సెంచరీ కంప్లీట్ చేశాడు. 2023లో కేకేఆర్‌పై రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ యశస్వీ జైస్వాల్ కూడా 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఇప్పటివరకు యశస్వీ పేరిట ఉన్న ఐపీఎల్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డును ఉర్విల్ సమం చేశాడు. ఇక షాబాజ్ వేసిన మరో ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ ఫోర్, సిక్స్ బాదిన ఉర్విల్...షాబాజ్ వేసిన మరో ఓవర్లో అవుటయ్యాడు. క్రీజ్‌లోకి వచ్చింది మొదలు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ మెరుపు ఇన్నింగ్స్ ఆడిన ఉర్విల్ 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్స్‌లతో 65 పరుగులు చేశాడు. రెండో వికెట్‌కు రుతురాజ్ గైక్వాడ్‌తో 34 బంతుల్లోనే 81 రన్స్ జోడించాడు. ఐపీఎల్‌లో ఉర్విల్‌కు ఇది తొలి హాఫ్ సెంచరీ. ఉర్విల్‌కు ఇది రెండో ఐపీఎల్ సీజన్. గత సీజన్‌లో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం లభించగా, ఈ సీజన్‌లో ఇది నాలుగో మ్యాచ్. ఈసారి వచ్చిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుంటున్నాడు.




## ప్లే ఆఫ్ ఆశలు సజీవం

# చెన్నై హ్యాట్రిక్ విజయం



**చెన్నై:** సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ చెలరేగింది. 203 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌పై 5వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ సాధించింది. మొత్తానికి ఆరో విజయంతో రాజస్థాన్ రాయల్స్‌ను కిందికి నెట్టి పాయిట్ల పట్టికలో అయిదో స్థానానికి చేరింది. ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. మిగతా మూడు మ్యాచ్‌ల్లో చెన్నై గెలిస్తే ప్లేఆఫ్ బెర్త్ ఖాయం. ఇక లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాలో మరో ఓటమి చేరింది. 6పాయింట్లతో అట్టడుగున నిలిచింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు దూరమైంది.

భారీ లక్ష్య ఛేదనకు సీఎస్‌కే ధాటిగానే ఆరంభించింది. తొలి ఓవర్లో సంజూ(28), గైక్వాడ్(42) చెరో బౌండరీ బాదారు. ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనూ ఒకే సిక్స్ సాధించారు. ఇక మొదట బౌండరీ, ఆ తర్వాత సిక్స్ బాదిన సంజూను తర్వాతి బంతికి రాఠీ క్లీన్ బౌల్డ్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఉర్విల్ పటేల్(65) పూనకం వచ్చినట్లు ఊగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, విజయానికి గట్టి పునాది వేశాడు. మధ్యలో సీఎస్‌కే కాస్త తడబాటుకు లోనైంది. సునాయాసంగా గెలుస్తుందనుకుంటే, మ్యాచ్‌ను చివరి వరకు తీసుకొచ్చింది. చివరి ఓవర్ తొలి రెండు బంతులకు శివమ్ దూబే (15 నాటౌట్) సిక్సర్లు బాది సీఎస్‌కేను గెలుపందించాడు. ఈ మ్యాచ్‌లో లక్నో చాలా క్యాచ్‌లు జారవిడిచి మూల్యం చెల్లించుకుంది. లక్నో బౌలర్లలో దిగ్వేష్, షాబాజ్ రెండేసి వికెట్లు తీశారు.




అంతకుముందు మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోర్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(33 బంతుల్లో 85; 10 ఫోర్లు, 6 సిక్స్‌లు).. మిచల్ మార్ష్(10)తో కలిసి ఆదిరే ఆరంభం ఇచ్చాడు. నాలుగో ఓవర్లోనే 50 మార్కు దాటించాడు. గత మ్యాచ్ సెంచరీ హీరో మిచెల్ మార్ష్ ఈసారి నిరాశపరిచినా, అతని స్థానంలో వచ్చిన నికోలస్ పూరన్(1)తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరినా... జోష్ ఇంగ్లిస్ జోరు తగ్గలేదు. బంతులను స్టాండ్స్‌ల్లోకి పంపిస్తూ చెన్నై బౌలర్లను బెంబెలెత్తించాడు. అతని ధాటికి పవర్ ప్లే మొదటి ఆరు ఓవర్లలోనే 91 రన్స్ వచ్చాయి. ఈ క్రమంలో 17 బంతుల్లోనే 6 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అంతే ధాటిగా ఆడుతూ సెంచరీ చేసే ఊపులో కనిపించాడు. చివరకు ఇంగ్లిస్ జోరుకు ఓవర్టన్ అడ్డకట్ట వేశాడు. కీపర్ క్యాచ్ ద్వారా పెవిలియన్‌కు పంపాడు. 112 పరుగుల వద్ద జోష్ ఇంగ్లిస్ అవుటైన తర్వాత లక్నో మిడిల్ ఆర్డర్ ఒక్కసారిగా తడబడింది. ఓవర్టన్, అన్షుల్ కంబోజ్.. లక్నో సూపర్ జెయింట్స్ మిడిలార్డర్‌కు బ్రేకులు వేశారు. కెప్టెన్ రిషబ్ పంత్(15), మార్క్‌రమ్(6), రఘు వంశీ(18) నిరాశపరిచారు.

డెత్ ఓవర్లలో షాదాబ్ అహ్మద్(43 నాటౌట్), హిమ్మత్ సింగ్(17) డెత్ ఓవర్లలో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. ఓవర్టన్ వేసిన 19వ ఓవర్లో రెచ్చిపోయిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 4, 6, 4 కొట్టాడు. హిమ్మత్ సింగ్(17)తో కలిసి షాదాబ్ ఏడో వికెట్ అర్ధ శతకం భాగస్వామ్యం నమోదు చేశాడు. కంబోజ్ వేసిన చివరి ఓవర్లో ఆఖరి బంతిని షాదాబ్ సిక్సర్‌గా మలవగా లక్నో స్కోర్ రెండొందలు దాటింది. చెన్నై బౌలర్లలో ఓవర్టన్ మూడు వికెట్లు, అన్షుల్ కంబోజ్ రెండు వికెట్లు, నూర్ ఆహ్మద్ ఓ వికెట్ పడగొట్టారు.

# చివరి ఓవర్ ఉత్కంఠ - ఆర్సీబీ గెలుపు




**రాయ్‌పూర్:** ఆర్సీబీ ఒడుతూ ఒడుతూ నెగ్గింది. చివరి ఓవర్ వరకు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ రెండు వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై గెలుపొందింది. 167పరుగుల లక్ష్య చేధనలో టాప్ ఆర్డర్ మరోసారి తడబడింది. కృనాల్ పాండ్యా(73) ఒంటరిపోరాటంతో మ్యాచ్ చివరి ఓవర్ వరకు ఉత్కంఠ రేపింది. చివరి ఓవర్లో 15 పరుగులు చేయాల్సిన దశలో రాజ్‌భవా ఒత్తిడికి లోనయ్యాడు. అయితే మూడో బంతికి షెఫర్డ్‌ను అవుట్ చేశాడు. 3బంతుల్లో 9 పరుగులు ఈదశలో వస్తూనే భువనేశ్వర్ సిక్స్ బాదాడు. తరువాతి బంతికి సింగిల్ తీశాడు. చివరి బంతికి రెండు రన్స్ చేయాల్సిన దశలో రసిఖ్ బౌలర్‌దిశగా ఆడి వేగంగా పరుగులు పూర్తి చేసి ఆర్సీబీకి అద్భుత విజయాన్ని అందించాడు. ఈ విజయంతో ఆర్సీబీ ఖాతాలో ఏడో గెలుపు చేరింది. 14 పాయింట్లతో నిలిచింది.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్... బెంగళూర్ బౌలర్ల ధాటికి ఆరంభం నుంచే తడబడింది. ముఖ్యంగా భువనేశ్వర్ కుమార్ ముంబైను దెబ్బతీశాడు. తొలి ఓవర్ చివరి బంతికి రికల్టన్(2)ను అవుట్ చేసి ముంబైకు మొదటి ఝలక్ ఇచ్చాడు. మరో ఎండ్‌లో రోహిత్ శర్మ(22) రెండు ఫోర్లు, రెండు సిక్సులతో ఊపుమీదున్నట్లు కనిపించాడు. అయితే భువీ తన రెండో ఓవర్ అయిదో బంతికి రోహిత్‌ను కీపర్ క్యాచ్‌ద్వారా పెవిలియన్ చేరాడు. క్రీజ్‌లోకి వచ్చుఇన కెప్టెన్ సూర్యకుమార్ ను తరౌతి బంతికే డకౌట్‌గా ఔట్‌చేశాడు. దీంతో ముంబై 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.

**ఆదుకున్న నమన్, తిలక్**

కష్టాల్లో పడ్డ ముంబైను నమన్ ధీర్(32 బంతుల్లో 47), తిలక్ వర్మ(42 బంతుల్లో 57) ఆదుకున్నారు. ఇద్దరూ ఆచితూచి ఆడుతూ మధ్యమధ్యలో బౌండరీలతో స్కోరును ముందుకు నడిపారు. నాలుగో వికెట్‌కు 82 రన్స్ జోడించడమే గాక స్కోరును వంద దాటించారు. ఆ తర్వాత ముంబై వేగంగా వికెట్లు కోల్పోయింది. నమన్‌ధీర్‌ను రసిఖ్ క్లీన్ బౌల్డ్ చేయగా, విల్ జాక్స్(10)ను షెపర్డ్ పెవిలియన్ చేర్చాడు. మరోవైపు అర్ధసెంచరీతో ఊపు మీదున్న తిలక్ వర్మను భువనేశ్వర్ అద్భుత బంతితో ఔట్ చేసి భారీ దెబ్బకొట్టాడు. దీంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులే చేయగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ 4 వికెట్లు తీయగా... హేజిల్ వుడ్ , సలామ్ దర్, షెఫార్డ్ తలా ఒక వికెట్ పడగొట్టారు.






## ఆసియా క్రీడలకు లాహిరి, ఈశ్వా క్వాలిఫై

హైదరాబాద్, మే 10(వార్త క్రీడా ప్రతినిధి): ఆసియా క్రీడలకు తెలంగాణ సెయిలర్లు కొమరవెల్లి లాహిరి, సురగాని ఈశ్వా అర్హత సాధించారు. భారత యాటింగ్ సమాఖ్య నిర్వహించిన ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో లాహిరి, ఈశ్వా.. ఈఆర్ఎస్ యూత్ కేటగిరిలో అగ్రస్థానంలో నిలిచారు. లాహిరి, ఈశ్వా అంతర్జాతీయ ట్రైనింగ్ సర్క్యూట్‌కు ఎంపికయ్యారని.. జులైలో ప్రకటించే భారత తుది జట్టులో చోటు దక్కించుకోవడం లాంఛనమని హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్ అధ్యక్షుడు సుహీమ్ షేక్ చెప్పారు. లాహిరి స్వస్థలం సిద్ధిపేట, ఈశ్వా సొంత ఊరు చిలుకూరు. లాహిరిది పేద కుటుంబం. కొవిడ్ సమయంలో లాహిరి తల్లి.. సెయిలింగ్ క్లబ్‌లో వంట చేసేది. ఆ సమయంలోనే లాహిరికి సెయిలింగ్‌పై ఇష్టం ఏర్పడింది. మరోవైపు ఈశ్వాకు తండ్రి లేడు. ఆమె తల్లి మాధవి ఒక కర్మాగారంలో రోజు కూలీగా పని చేస్తోంది. సెయిలింగ్‌ను ఇష్టపడడంతో ఆమె కుమార్తెను హైదరాబాద్ క్లబ్‌కు తీసుకొచ్చింది. ఎంతోమంది పేద క్రీడాకారులను సెయిలర్లుగా మలిచిన హైదరాబాద్ సెయిలింగ్ క్లబ్.. ఈశ్వాకు కూడా అవకాశం ఇచ్చింది. కొన్నాళ్లుగా జాతీయ స్థాయిలో లాహిరి, ఈశ్వా స్థిరంగా రాణిస్తున్నారు.

# నాలుగు కంపెనీల్లో లక్ష కోట్లు ఆవిరి




**ముంబయి, మే 10:** ఈక్విటీ మార్కెట్లలోని టాప్ పది కంపెనీల్లో నాలుగుకంపెనీల మార్కెట్ విలువలు రూ.1 లక్షకోట్లు క్షీణించాయి. వీటిలో స్టేట్‌బ్యాంకు ఎక్కువ నష్టపోయింది. ఎస్‌బిఐ మార్కెట్ క్యాప్ రూ.44,722.34 కోట్లు క్షీణించి రూ.9,41,107.62కోట్లకుచేరింది. భారతి ఎయిర్‌టెల్ విలువలు కూడా 31,167.1 కోట్లు క్షీణించి రూ.11,18,055.03 కోట్లకు చేరింది. టిసిఎస్ విలువలు కూడా రూ.28,456.26 కోట్లు తగ్గి రూ.8,66,477.69కోట్లకు చేరాయి. ఎల్‌అండ్‌టి కూడా రూ.5371.84కోట్లు క్షీణించి రూ.5,46,621.21 కోట్లకు చేరింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మార్కెట్‌క్యాప్ రూ.15,425.09 కోట్లు పెరిగి రూ.12,02, 699.26 కోట్లకు చేరింది. బజాజ్‌ఫైనాన్స్ మార్కెట్ విలువలు కూడా రూ.11,486.89 కోట్లు పెరిగి రూ.5,94,610 కోట్లకు చేరితే హిందూస్థాన్ యూనిలీవర్ రూ.8763.97 కోట్లు పెరిగి రూ.5,37,562.98 కోట్లకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6563.28 కోట్లు పెరిగి రూ.19,42, 866.58 కోట్లకు పెరిగింది. ఎల్ఐసి సంస్థ కూడా రూ.2751.37 కోట్లుపెరిగి రూ.5,07,549.44 కోట్లుగా ఉంది. ఐసిఐసిఐబ్యాంకు మార్కెట్ విలువలు కూడా రూ.1694.61 కోట్లుపెరిగి రూ.9,06,675.39 కోట్లుగా ఉంది. రిలయన్స్ టాప్ సంస్థల్లో అగ్రగామిగా నిలిస్తే వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, ఐసిఐసిబ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, హిందూస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసి సంస్థలు నిలిచాయి.

# మార్కెట్‌లోకి ఒకేసారి పది కొత్త ఫండ్స్

**ముంబయి, మే 10:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఒకేసారి 10 కొత్త పథకాలు ప్రారంభం అయ్యాయి. న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా 7 కొత్త స్కీమ్స్ లాంచ్ కాగా మరో 3 స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్ హౌస్‌లు తమ పోర్ట్ ఫోలియోలోని ఖాళీలను పూరించేందుకు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫండ్స్ లాంచ్ చేస్తున్నాయి.

ఈసారి తీసుకొచ్చిన కొచ్చిన కొత్త ఫండ్స్‌లో నాలుగు ఈక్విటీ ట్రేడెడ్ ఫండ్స్, రెండు ఇండెక్స్ ఫండ్స్, ఒక కాంట్రా ఫండ్ ఉన్నాయి. ఇక ఎస్ఐఎఫ్ ఫండ్స్ రెండు వేరు వేరు కేటగిరీల నుంచి వస్తున్నాయి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ నుంచే రెండు కొత్త స్కీమ్స్ లాంచ్ అయ్యాయి. ఈక్విటీ ట్రేడెడ్ ఫండ్స్ కేట గిరీ నుంచి నాలుగు కొత్త ఫండ్స్ ఉన్నాయి. ఇందులో ఎడెల్వాయిస్ నిఫ్టీ నెక్స్ట్ 50 ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 14వ తేదీతో ముగు స్తుంది. ఎస్‌బీఐ నిఫ్టీ 200వాల్యూ 30ఈటీఎఫ్ ఎస్‌బీఐ నిఫ్టీ స్మాల్ క్యాప్ 250 ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 18వ తేదీతో ముగుస్తుంది. ఇక గ్రో నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ 20వ తేదీతో ముగుస్తుంది.

యాక్సిస్ నిఫ్టీ క్యాపిటల్ మార్కెట్స్ ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ 15వ తేదీతో ముగుస్తుంది.




గ్రో నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ మే 20తో ముగుస్తుంది. మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ నుంచి కాంట్రాఫండ్ పేరుతో న్యూ ఫండ్ ఆఫర్ లాంచ్ అయింది. మోతీలాల్ ఓస్వాల్ కాంట్రా ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ఓపెన్ అవగా 22వ తేదీ వరకు కొనసాగనుంది. టాటా మ్యూచువల్ ఫండ్ నుంచి టైటానియం ఈక్వీటీ లాంగ్‌షార్ట్ ఫండ్ లాంచ్ అయింది. ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ 11వ తేదీతో ముగుస్తుంది. యూనియన్ మ్యూచువల్ ఫండ్ నుంచి అర్థాయ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఫండ్ రాగా ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ 18వ తేదీ వరకు ఉంటుంది. క్యూ ఎస్ఐఫ్ సెక్టార్ రొటేషన్ లాంగ్‌షార్ట్ ఫండ్ అనే ఎస్ఐఎఫ్ స్కీమ్‌ని క్వాంట్ మ్యూచువల్ ఫండ్ లాంచ్ చేసింది. ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కొనసాగుతోంది. ఈనెల 11వ తేదీతో ముగుస్తుంది.

# ఎక్కువ దిగుమతుల వల్లే రూపాయి క్షీణత

**న్యూఢిల్లీ, మే 10:** ఐదేళ్లక్రితం డాలరుతో రూపాయి మారకం విలువలు రూ.80గా ఉన్నపుడే విస్తృతంగా జరిగిన చర్చలు ఇపుడు పశ్చిమాసియా ఉద్రిక్తతలతో డాలర్ విలువలు పటిష్టం అయి రూపాయి మారకం విలువలు 100కు చేరుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, అమెరికా వడ్డీ రేట్ల పెంపు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రూపాయి బలహీనతకు కారణాలుగా చెబుతున్నారు. అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థల్లో డాలర్ ప్రభావం అంతగా బలంగా ఉండటంతో భారత్ వంటి దేశాలు దానిపై ఆధారపడుతూనే, అదే ఆధారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రపంచ మొత్తం సరుకు వాణిజ్యంలో అమెరికా వాటా సుమారు 15 శాతమే అయినప్పటికీ, గ్లోబల్ ట్రేడ్ ఇన్వాయిస్‌లలో దాదాపు 54శాతం డాలర్లలోనే ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే విదేశీ మారక



లావాదేవీల్లో సుమారు 88శాతం ట్రేడ్లలో డాలర్ ఒక భాగంగా ఉంటుంది. ప్రపంచ విదేశీ మారక నిల్వల్లో దాదాపు 58 శాతం ఇప్పటికీ డాలర్ ఆస్తుల రూపంలోనే ఉన్నాయి. రూపాయి దీర్ఘకాలిక గమనం పరిశీలిస్తే డాలర్ ప్రభావం ఎంత బలంగా ఉందో అర్థమవుతుంది. 2011 ప్రారంభంలో 1 డాలర్ విలువ సుమారు 44 ఉండేది. 2013లో టేపర్ టాంట్రమ్ సమయానికి 60 సమీపానికి చేరింది. కరోనా మహమ్మారి నాటికి రూపాయి విలువ 70 దాటింది. 2022లో ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో రూపాయి 80నుంచి 85 మధ్య ట్రేడ్ అయింది. 2026 నాటికి ఆఫ్‌షోర్ మార్కెట్లో రూపాయి 100కు చేరుతుందనే చర్చలు పెరిగాయి.

భారత్ వద్ద ప్రస్తుతం సుమారు 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయి. వృద్ధి పెరిగే కొద్దీ డాలర్‌పై ఆధారపడటం కూడా పెరుగుతోంది ఈ ఏడాదిలో భారత్ 100 బిలియన్లకు పైగా ఎలక్ట్రానిక్స్ దిగుమతి చేసుకుంది. 2030 నాటికి సెమీకండక్టర్ దిగుమతులు కూడా 100 బిలియన్లు దాటే అవకాశం ఉంది. టెలికమ్యూనికేషన్ మౌలిక వసతులు, పారిశ్రామిక యంత్రాలు, సోలార్ మాడ్యూల్స్, లిథియమ్ అయాన్ బ్యాటరీలు, అడ్వాన్స్‌డ్ తయారీ రంగానికి అవసరమైన పరికరాల కోసం భారత్ ఇప్పటికీ దిగుమతులపై అధికంగా ఆధారపడుతోంది. దీంతో ఒక ఆసక్తికరమైన విరుద్ధ పరిస్థితి ఏర్పడుతోందని ఆర్థిక విశ్లేషకుల అంచనా.

## కెవైసి పాటించని సంస్థలపై ఆర్బీఐ జరిమానా

**ముంబయి, మే 10:** కెవైసి నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేటువేస్తోంది. తాజాగా మరో బ్యాంకుపై చర్యలు తీసుకుంది. నో యువర్ కస్టమర్ కెవైసీకి సంబంధించిన నిబంధనలు పాటించడంలో విఫలమైనట్లు గుర్తించిన క్రమంలో ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యెస్ బ్యాంకు పై చర్యలు తీసుకుంది. రూ.31.80 లక్షల మేర పెనాల్టీ విధించింది. మరో ఫైనాన్స్ సంస్థకు సైతం భారీగా పెనాల్టీలు వేసింది. కస్టమర్లతో ఖాతా ఆధారిత సంబంధాన్ని ఏర్పరచుకునేందుకు, సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ కేటాయించిన కేవైసీ ఐడెంటిఫైయర్‌ను ఉపయోగించే వ్యవస్థను ఏర్పాటు చేయడంలో బ్యాంకు విఫలమైందని ఆర్‌బీఐ తెలిపింది. గతంలో, 2025 మార్చి 31 నాటి బ్యాంకు ఆర్థిక స్థితికి సంబంధించి పర్యవేక్షక మూల్యాంకనం కోసం ఆర్‌బీఐ ఒక చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ క్రమంలోనే కేవైసీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో బ్యాంక్ విఫలమైందని తెలిపింది. ఇందుకు సంబంధించి నోటీసులు జారీ చేసింది.

## 1000 మంది ఉద్యోగులపై వేటు

**న్యూఢిల్లీ, మే 10:** నైతిక ప్రవర్తన, ఉద్యోగ నియమావళి ఉల్లంఘనల కింద గడచిన మూడేళ్లలో ఎయిరిండియా వెయ్యిమందికిపైగా ఉద్యోగులను తొలగించింది. అలాగే ఉద్యోగులకు ఇచ్చిన విరామప్రయాణ వ్యవస్థను దుర్వినియోగంచేసిన వారిపైనా వేటు వేసినట్లు ఎయిర్‌లైన్ క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. ప్రతిఏటా వందలాదిమంది ఉద్యోగులు ఈ నిబంధనలు పాటించనందుకు ఉద్వాసన పలకాల్సి వస్తోందని, ఉద్యోగులు తమ నైతిక నియమావళిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

# కేంద్రానికి సిఐఐ 5 పాయింట్ల అజెండా



## పారిశ్రామికరంగం ఇంధన సంరక్షణ పాటించాల్సిందే

## ధరల స్థిరత్వంతో సుంకాలను పునరుద్ధరించుకోవచ్చు

**న్యూఢిల్లీ, మే 10:** ముడిచమురుధరల్లో స్థిరత్వం నెలకొంటున్నందున కేంద్రం ఇప్పటివరకూ తగ్గించిన అదనపు సుంకాలనుపునరుద్ధరించవచ్చని సిఐఐ కేంద్రానికి సూచించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా పెట్రోలు, డీజిల్‌పై ప్రత్యేకించి రూ.10 అదనపు సుంకాన్ని తగ్గించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సిఐఐ ఐదు పాయింట్ల అజెండానుప్రతిపాదించింది. ప్రస్తుత గ్లోబల్ అనిశ్చితుల్లో ఈ అజెండా అమలు అనివార్యం అవుతున్నదని స్వచ్ఛందంగా ఇంధన సంరక్షణ అనివార్యమని పేర్కొంది. ప్రైవేటు ఇన్వెస్ట్‌మెంట్ కార్యాచరణ మెరుగుపడుతోందని చెప్పిన సిఐఐ 1200 కంపెనీలుమాత్రమే కేంద్రం కొత్తగాప్రకటించిన సిఎంఐఐ పథకాన్ని వినియోగించుకున్నాయని అంతకుముందున్న రూ.4.6 లక్షలకోట్లనుంచి ప్రైవేటు మూలధన వ్యయం రూ.7.7 లక్షలకోట్లకు చేరిందని అన్నారు. సిఐఐ డైరెక్టర్‌జనరల్ చంద్రజిత్ బెనర్జీ మాట్లాడుతూ ప్రైవేటు మూలధన వ్యయం ఇన్వెస్ట్‌మెంట్ సైకిల్‌లో కీలకమని పేర్కొంటూ పరిశ్రమలు కూడా ఇంధన సంరక్షణ పాటించాలని, ఇంధనం, విద్యుత్ వినియోగంలో వచ్చే రెండుత్రైమాసికాల్లో మూడు నుంచి ఐదుశాతం వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. అలాగే భారీ కార్పొరేట్ సంస్థలు ఎంఎస్ఎంఇలకు చెల్లింపుల్లో కూడా స్పష్టత ఇవ్వాలని 45రోజుల్లోపు చెల్లించాలని సూచించారు. ట్రెడ్స్ ప్లాట్‌ఫామ్, సప్లయిచైన్ ఫైనాన్సింగ్ యంత్రాంగాలను వినియోగించి మూలధన సమస్యలను కూడా ఎంఎస్ఎంఇలకు పరిష్కరించాలని అభిప్రాయపడ్డారు. ఇంధన ధరలు స్థిరంగా ఉన్న తరుణంలో ప్రభుత్వం విధించిన సుంకాలను ఆరునుంచి తొమ్మిదినెలల్లో దశలవారీగా తగ్గించే వీలుంటుందన్నారు. ఉత్పత్తి రంగం ప్రైవేటు మూలధన వ్యయంలో రూ.3.8 లక్షలవరకూ ఉందని, మెటల్స్, ఆటోమొబైల్స్, రసాయనాలు కీలకమని అలాగే సేవలరంగం రూ.3.1 లక్షల కోట్లు కాగా 40శాతం వాటాతో ఉంది. ట్రేడింగ్ కమ్యూనికేషన్స్, ఐటి, ఐటిఇఎస్ రంగాలు వీటిలోకీలకమన్నారు. ఆర్డర్‌బుక్స్ కూడా 10.3శాతంపెరిగిందని, బ్యాంకు క్రెడిట్ గ్రోత్ 10శాతం పెరిగిందని, ఈ ఏడాది రెండో అర్థభాగంలో పదినుంచి 14శాతానికి పెరుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps